RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDiA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 282, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 శనివారం - 11 - జనవరి - 2025 , వెల రూ.5/-

## వాళ్లకు మాత్రమే ఈసారి ఛాన్స్ : సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : ఐఐటీల్లో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 మూడుసార్లు రాసుకోవచ్చని ప్రకటించి.. ఆ తర్వాత రెండుసార్లకే పరిమితం చేయడంపై పలువురు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై శుక్రవారం విచారణ జరిపిన న్యాయస్థానం జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను రెండుసార్లు రాసేలా జేఏబీ తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని పేర్కొంది. అలాగే ఐఐటీ కాన్పూర్ ప్రకటన నేపథ్యంలో 2024 నవంబర్ 518 తేదీల మధ్య కాలంలో తమ కోర్సుల నుంచి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులకు ఉపశమనం కలిగించింది.

## మకరజ్యోతికి వెళ్తున్నారా..? తిరుపతి ఘటనతో అప్రమత్తమైన శబరిమల..!





న్యూఢిల్లీ : ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో తొక్కిసలాట ఘటనతో దేశవ్యాప్తంగా కలకలం రేగింది. తిరుపతి ఘటన నేపథ్యంలో.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కలవరం మొదలైంది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే ఆలయాల అధికారులు అప్రమత్తమయ్యారు. తిరుపతి ఘటన నేపథ్యంలో..అన్ని ఆలయాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. భారీ జన సందోహాలు వస్తున్న నేపథ్యంలో,.. ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసు కుంటున్నారు.

## ట్రంప్ నైపుణ్యం కలిగిన సంధానకర్త.. ప్రజల దృష్టిని మరల్చేందుకే అలాంటి వ్యాఖ్యలు : ట్రూడో





న్యూఢిల్లీ : అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేయాలంటూ ట్రంప్ ఇటీవలే కీలక సూచన చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఇద్దరు దేశాధినేతల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. ట్రంప్ సూచనను ట్రూడో ఘాటుగా తిరస్కరించారు. యూఎస్‌లో కెనడా విలీనమయ్యే అవకాశమే లేదని ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకూడదు..

**కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి**

**సాగు యోగ్యంకాని భూముల జాబితా రూపొందించాలి.. క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలి**

**భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'**

**2023-24లో కనీసం 20 రోజులు ఉపాధి హామీ చేసినవారు దీనికి అర్హులు**



హైదరాబాద్: రాష్ట్రంలో రైతులు పంట వేసినా, వేయకపోయినా.. వ్యవసాయ యోగ్య మైన ప్రతి ఎకరా భూమికి రైతుభరోసా అందుతుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులకు ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావు లేదని చెప్పారు. రైతుభరోసాతోపాటు భూమి లేని నిరుపేద కూలీల కుటుంబాలకు ఏటా రూ.12 వేల నగదు సాయం అందించే 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకానికి ఈనెల 26 నుంచి శ్రీకారం చుడుతున్నామని వివరించారు. ఉపాధి హామీ పనులకు వెళ్తున్న భూమిలేని కుటుంబాలకు 'ఆత్మీయ భరోసా' పథకం వర్తిస్తుందని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ సుదీర్ఘంగా మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలు, అవసరమైన వివరాల సేకరణ, లబ్ధిదారుల జాబితాల తయారీ మొదలైన అంశాలను చర్చించారు.

## నేనే క్షమాపణ చెప్పాను.. మీకు చెప్పడానికి ఏంటి నామోషీ?: పవన్ కల్యాణ్



2లో

- టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలన్న పవన్
- కొందరు అధికారులు పని చేయడం మానేశారని మండిపాటు
- కూటమి ప్రభుత్వం 15 ఏళ్లకు తక్కువ కాకుండా ఉండాలని ఆకాంక్ష

అమరావతి : తిరుమల తొక్కిసలాట ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విషాద ఘటనపై టీటీడీ ఛైర్మన్, సభ్యులు మిగతా..2లో

## ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు: వైఎస్ షర్మిల



- రాష్ట్ర ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారన్న షర్మిల
- విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శ
- మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని వ్యాఖ్య
- మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరమన్న షర్మిల

## కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ రెడ్డి ఏమీ చేయలేకపోతున్నారా?: బండి సంజయ్



2లో

- ఫార్ములా కేసులో కేటీఆర్ అరెస్టైతే ఆందోళనలు ఎందుకు చేయాలని ప్రశ్న
- కేటీఆర్ స్వతంత్ర సమరయోధుడా? అని ఆగ్రహం
- కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి మౌనంగా ఎందుకు ఉంటున్నాడని ప్రశ్న

## ఢిల్లీలో పాతికేళ్లుగా బీజేపీకి అధికారం దక్కలేదు... అందుకే ద్వేషం పెంచుకుంది: కేజ్రీవాల్



- ఢిల్లీని బీజేపీ నేర రాజధానిగా మారుస్తోందని ఆగ్రహం
- దొంగతనాలు, చైన్ స్నాచింగ్, గ్యాంగ్ వార్‌లు నిత్యకృత్యమయ్యాయని ఆగ్రహం
- మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారన్న కేజ్రీవాల్

# దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుంది

- హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించాం: రేవంత్ రెడ్డి
- ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందన్న సీఎం
- రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చేయడమే కల అన్న రేవంత్ రెడ్డి
- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందన్న సీఎం



హైదరాబాద్ : హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందన్నారు. సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చేయడమే తన కల అన్నారు.

## రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం: చంద్రబాబు



- రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామన్న చంద్రబాబు
- నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్న సీఎం

# పాడ్‌కాస్ట్‌లో పీఎం మోడీ అరంగేట్రం

- జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌తో మోడీ పాడ్‌కాస్ట్‌లో వివరించారు
- 'రాజకీయాల్లోకి ప్రవేశం సులభమే, కానీ విజయం సాధించడమనేది పూర్తిగా భిన్నమైన సవాల్'
- ఒక లక్షం గల వ్యక్తులు కృతకృత్యులు అవుతారని, వ్యక్తిగత ఆకాంక్షలు గలవారు రాజకీయ రంగంలో విఫలం అవుతారని మోడీ



2లో

న్యూఢిల్లీ : ఒక రాజకీయ నేత జయప్రదం కావడానికి కావలసిన లక్షణాలను ప్రధాని నరేంద్ర మోడీ జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ తో పాడ్‌కాస్ట్‌లో వివరించారు. సంభాషణ శక్తి, అంకితభావం, ప్రజలతో అనుసంధానమై ఉండడం ఆవశ్యకమని ప్రధాని మోడీ ఉద్ఘాటించారు.

## చైనాలో మరో కలకలం... కొత్త వేరియంట్ తో కలవరం!





న్యూఢిల్లీ : చైనాలో హ్యూమన్ మెటా న్యుమో వైరస్ (హెచ్ఎంపీవీ) కలకలం తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వైరస్ కు సంబంధించిన కేసులు ఇప్పుడు భారత్ లోనూ కలకలం రేపుతున్నాయి. వీటిపై భయాందోళనలు అవసరం లేదని ప్రభుత్వం చెబుతున్నా ఆందోళనలు ఆగడం లేదని అంటున్నారు. ఈ సమయంలో చైనాలో మరో కలకలం మొదలైంది. / అవును... మిగతా..2లో

శుభోదయ



## మకరజ్యోతికి వెళ్తున్నారా..?

## తిరుపతి ఘటనతో అప్రమత్తమైన శబరిమల..!

మొదటి పేజి తరువాయి

దేశంలో పలు ప్రముఖ ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో గతంలోనూ ఎన్నో తొక్కిసలాట ఘటనలు జరిగాయి. వసతులు, భయాలు, కొందరి తొందరపాటు చర్యలతో ఎన్నో ప్రాణాలు గాల్లో కలిశాయి. దక్షిణాదిలో ప్రసిద్ధిచెందిన కేరళ శబరిమల పుణ్యక్షేత్రంలో జరిగిన విషాదాన్ని ఇప్పటికీ ఎవరూ మరిచిపోలేరు. 2011 జనవరి 14న జరిగిందీ దారుణం. శబరిమల పరిధిలోని పుల్లమేడు దగ్గర భక్తుల పైకి జీపు దూసుకెళ్లటం తొక్కిసలాటకు కారణమైంది. ఈ దుర్ఘటనలో 104మంది మరణించారు. మకరజ్యోతి దర్శనాల్లో తొక్కిసలాటలు, చావు కేకలతో అప్పట్లో కేరళ ఉలిక్కిపడింది. తిరుపతి ఘటనతో, మరోసారి గత విషాదాలను, చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకుంది శబరిమల. ఇక మకరవిళక్కు.. జనవరి 14వ తేదీన సంక్రాంతి నాడు రానుంది. ఆ రోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు.. మకరజ్యోతి ముమ్మార్లు కనిపిస్తుంది. ఇప్పటికే లక్షలాది మంది భక్తులతో శబరిమల కిటకిటలాడుతోంది. ఇక మకర జ్యోతి దర్శనం వచ్చే రోజున ఆ జన సందోహం.. మరింత భారీగా పెరగనుంది. ఆ సమయంలో ఎలాంటి తోపులాటలు, తొక్కిసలాటలకు తావు ఇవ్వకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. మకర జ్యోతి దర్శనం కోసం ఇప్పటికే శబరిమలకు లక్షలాదిగా పోటెత్తారు భక్తులు. అయితే తిరుపతి తొక్కిసలాట ఘటనతో శబరిమల ఆలయ అధికారులు అప్రమత్తం అయ్యారు. మకరజ్యోతి నాడు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆన్‌లైన్ దర్శనాల టికెట్ల సంఖ్యను అధికారులు కుదించారు. జనవరి 13వ తేదీన 50 వేల మందికి ఆన్‌లైన్ స్లాట్లు కేటాయించారు. జనవరి 14వ తేదీన 40వేలమందికి, 15న 60 వేలమంది.. ఆన్‌లైన్ దర్శన టికెట్లను బుక్ చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శబరిమల అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## ట్రంప్ నైపుణ్యం కలిగిన సంధానకర్త..

## ప్రజల దృష్టిని మరల్చేందుకే అలాంటి వ్యాఖ్యలు : ట్రూడో

మొదటి పేజి తరువాయి

మరోసారి అదే విషయంపై ట్రూడో స్పష్టతనిచ్చారు. సుంకాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ట్రంప్ విలీనం వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఈ మేరకు ట్రంప్‌పై ట్రూడో కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ చాలా నైపుణ్యం కలిగిన సంధానకర్త అంటూ వ్యాఖ్యానించారు. అమెరికా ప్రజలు చమురు, సహజ వాయువు, విద్యుత్, స్టీల్, అల్యూమినియం, కలప, కాంక్రీట్ వంటివన్నీ కెనడా నుంచే కొనుగోలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. తమ దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తానని ఆయన అంటున్నారు. అలా చేసే ముందు ప్రజల దృష్టిని మరల్చేందుకే విలీనం వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. అమెరికాలో కెనడా విలీనం ఎప్పటికీ జరగదని తేల్చి చెప్పారు. తమ ప్రజలు కెనడియన్లుగానే ఉండేందుకు ఇష్టపడతారని స్పష్టం చేశారు. టారిఫ్‌లు విధిస్తే వాటి ధరలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉందని ట్రూడో పేర్కొన్నారు. 2018 వాణిజ్య వివాదం సమయంలో అమెరికా వస్తువులను లక్ష్యంగా చేసుకొని కెనడా కౌంటర్ టారిఫ్‌లను ఉపయోగించడాన్ని ఈ సందర్భంగా ట్రూడో ప్రస్తావించారు. అయితే, ఈ సారి తాము అలా చేయకూడదని అనుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఒకవేళ అలా చేస్తే కెనడియన్లకు ధరలను పెంచినట్లేఅవుతుంది.. వాణిజ్య సంబంధాలను కూడా దెబ్బతీస్తుందని ట్రూడో వివరించారు.

వివాదం ఏంటి..?

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ట్రంప్.. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే కెనడా, మెక్సికో, చైనా వస్తువులపై భారీ సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలోకి అక్రమ వలసలు, మాదక ద్రవ్యాల స్మగ్లింగ్ నివారణకు ఇవి సహాయపడతాయని ఆయన చెప్పారు. మెక్సికో, కెనడా నుంచి వచ్చే ప్రతి వస్తువుపై 25 శాతం సుంకం విధించే ఉత్తర్వులపై జనవరి 20 సంతకం చేస్తానని ట్రంప్ చెప్పారు. ఫెంటానిల్ స్మగ్లింగ్‌ను చైనా అరికట్టే వరకు ఆ దేశం నుంచి వచ్చే వస్తువులపై అదనంగా 10 శాతం సుంకం విధించనున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన తర్వాత ట్రంప్‌తో కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయ్యారు. ఆ భేటీ సందర్భంగా ట్రూడోకు ట్రంప్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాలను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదంటే సుంకాలు పెంచుతానని హెచ్చరించారు. ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని సూచించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇక ఇంతలో కెనడా ప్రధాని ట్రూడో రాజీనామా చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన ప్రకటన తర్వాత ట్రంప్ మరోసారి కెనడాను 51వ రాష్ట్రంగా చేయాలనే ప్రతిపాదనను పునరుద్ఘాటించారు. అమెరికాలో 51వ రాష్ట్రంగా ఉండటం కెనడాలో చాలా మంది ప్రజలకు ఇష్టమేనని వ్యాఖ్యానించారు. కెనడాకు అధికంగా రాయితీలు ఇచ్చి తమ దేశం ఎక్కువ కాలం నష్టపోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయం కెనడా ప్రధాని ట్రూడోకు తెలుసు కాబట్టే రాజీనామా చేశారని వ్యాఖ్యానించారు. అమెరికాలో విలీనమైతే దిగుమతి సుంకాలు ఉండవని, పన్నులు తగ్గుతాయన్నారు. అంతేకాకుండా రష్యా, చైనాలకు చెందిన నౌకల నుంచి ఎలాంటి ముప్పు ఉండదని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్రంప్ ప్రతిపాదనపై ట్రూడో ఘాటుగా స్పందించారు. అలా జరిగే సమస్యే లేదని తేల్చి చెప్పారు. ఇదే అంశంపై ఇప్పుడు మరోసారి క్లారిటీ ఇచ్చారు.

## వాళ్లకు మాత్రమే ఈసారి ఛాన్స్ : సుప్రీం కోర్టు

మొదటి పేజి తరువాయి

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్షకు వారు రిజిస్టర్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను మూడుసార్లు రాసే అవకాశం కల్పిస్తున్నట్లు నవంబర్ 5న ఐఐటీ కాన్పూర్ నిర్ణయించింది. ఆ తర్వాత 18 వ తేదీన జాయింట్ అడ్మిషన్ బోర్డు (జేఏబీ) మూటర్న్ తీసుకోవడంతో పలువురు అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల అర్హత ప్రమాణాల్లో చేసిన ఆకస్మిక మార్పులు పిటిషనర్లతో పాటు ఇలాంటి వేలాది మంది విద్యార్థులు ఐఐటీల్లో ప్రవేశించేందుకు విలువైన అవకాశాన్ని ప్రభావితం చేస్తాయని సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నిర్ణయం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని తెలిపారు. ఐఐటీల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి 2013 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ పేరిట పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దానికి ఇంటర్ పాసైన సంవత్సరంతోపాటు ఆ తర్వాతి ఏడాది , అంటే వరుసగా రెండుసార్లు మాత్రమే హాజరు కావొచ్చు. దాన్ని మూడుసార్లకు పెంచుతూ జేఈఈ అడ్వాన్స్‌డ్ నిర్వహణ బాధ్యత తీసుకున్న ఐఐటీ కాన్పూర్ గత ఏడాది నవంబరు 5వ తేదీన ప్రకటించింది. పట్టుమని 15 రోజులు కాకముందే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. దీంతో గతంలో మాదిరిగానే రెండుసార్లు మాత్రమే ఈ పరీక్ష రాసుకోవచ్చు. వచ్చే మే నెలలో జరిగే అడ్వాన్స్‌డ్ పరీక్షకు 2024 మార్చి, 2025 మార్చిలో జరిగే ఇంటర్ లేదా తత్సమానమైన పరీక్షల్లో పాసైన వారు మాత్రమే అర్హులు. అంతకంటే ముందు ఉత్తీర్ణులైన వారికి అవకాశం ఉండదు.

## ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు: వైఎస్ షర్మిల

అమరావతి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. హోదా ఇస్తామని మోసం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో కలిసి సీఎం చంద్రబాబు పవన్ వేదిక పంచుకున్నారని విమర్శించారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ ట్వీట్ చేశారు. "ఏపీ ప్రజలను ప్రధాని మోదీ దారుణంగా వెన్నుపోటు పొడిచారు. హోదా ఇస్తామని మోసం చేశారు. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఏటువంటి ప్రకటన లేదు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదు. ఉత్తరాంధ్ర-రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ నిధుల గురించి మాట్లాడలేదు. కడప స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. అలాంటి పార్టీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయి. ఇదెక్కడి న్యాయం. ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబుది సక్రమ సంబంధం అయితే.. జగన్‌ది అక్రమ సంబంధం. బదులు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన జగన్.. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకాస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి వారసులు బీజేపీని వ్యతిరేకిస్తుంది మేము మాత్రమే. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరం" అని షర్మిల పేర్కొన్నారు.

## ఢిల్లీలో పాతికేళ్లుగా బీజేపీకి అధికారం దక్కలేదు...

## అందుకే ద్వేషం పెంచుకుంది: కేజ్రీవాల్



Arvind Kejriwal

న్యూఢిల్లీ : పాతికేళ్లుగా బీజేపీకి ఢిల్లీలో అధికారం దక్కలేదని, దీంతో ఇక్కడి ప్రజలపై ఆ పార్టీ ద్వేషం పెంచుకుందని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. అందుకే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీని నేర రాజధానిగా మారుస్తోందని మండిపడ్డారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్, గ్యాంగ్ వార్‌లు నిత్యకృత్యమైన నేపథ్యంలో మహిళలు ఇంట్లో నుంచి బయటకు అడుగు పెట్టాలంటే భయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోహిణ్యా చొరబాటుదారుల పేరుతో పూర్వాంచలి, దళితుల ఓట్లను పెద్ద ఎత్తున తొలగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ చర్యలతో ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే అపార్ట్‌మెంట్లకు ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవడానికి రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నిధులు మంజూరు చేస్తామన్నారు.

# అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకూడదు..

మొదటి పేజి తరువాయి

పలు అంశాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వారు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. సీఎం రేవంత్ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే.. "వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలి. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలి. రియల్ ఎస్టేట్ భూములతోపాటు లేఅవుట్ చేసిన వాటిని, వ్యవసాయేతర అవసరాలకోసం 'నాలా' కన్వర్షన్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు రైతుభరోసా అనర్హత జాబితాలోకి వస్తాయి. ఈ మేరకు గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులు, టీజీఐఐసీ లేఅవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితా రూపొందించాలి. విలేజ్ మ్యాప్‌లతోపాటు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి అనర్హమైన భూములను ధ్రువీకరించుకుని, గ్రామసభలో ప్రదర్శించాలి. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలి. ఇదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాల్సిన బాధ్యత కూడా కలెక్టర్లపైనే ఉంది. ఇందుకోసం ప్రతి జిల్లాకు, ప్రతి మండలానికో నోడల్ ఆఫీసర్‌ను నియమించాలి. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగమైంది. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా పంట పెట్టుబడి సాయం అందించారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదు.

ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..

రాష్ట్రంలో భూమిలేని నిరుపేద ఉపాధి కూలీల కుటుంబాలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'పథకం ఏటా రూ.12 వేల నగదు సాయం అందిస్తాం. 2023-%24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుంది. ఏళ్లకేళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులతోపాటు గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తాం. ఒక కుటుంబానికి ఒకేచోట రేషన్‌కార్డు ఉండాలి. వేర్వేరు ప్రాంతాల్లో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రాబోయే రోజుల్లో 'వన్ రేషన్.. వన్ స్టేట్'విధానాన్ని తీసుకురాబోతున్నాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు లబ్ధిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలి.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు..

ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించాం. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశాం. అర్హుల జాబితాలను వెంటనే సిద్ధం చేయాలి. పథకాలను సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉంది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల ఆమోదంతో అర్హుల జాబితాలను గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభల్లో ప్రదర్శించాలి. లబ్ధిదారుల ఎంపికకు సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను వెల్లడించాలి. ఈ నెల 11 నుంచి 15వ తేదీలోగా వివిధ పథకాలకు సంబంధించి సన్నద్ధత పనులను పూర్తి చేయాలి. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలి. 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలి. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అయినందున ఈ జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యముంది. ఈ రోజున నాలుగు ప్రతిష్ఠాత్మకమైన పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది.



విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత కలెక్టర్లదే..

మా ప్రభుత్వానికి పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్లలాంటివి. ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందనే నమ్మకం, విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉంది. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి అసలైన ప్రతినిధులు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వారి నిర్వహించాల్సిన పాత్రను పోషిస్తారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లే. ప్రభుత్వ పని తీరుకు అదే కొలమానం అవుతుంది. కొందరు కలెక్టర్లు ఇప్పటికీ ఆఫీసుల్లోనే కూర్చొని పనిచేయాలని అనుకుంటున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లాలని గతంలో పలుమార్లు సూచించాం. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాలి."అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జనవరి 26 తర్వాత జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు

జనవరి 26 తరువాత జిల్లాల్లో పర్యటిస్తా. ఆకస్మిక తనిఖీలు చేస్తా. ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవు. కలెక్టర్లు క్షేత్రస్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలి. మహిళా ఐఏఎస్ అధికారులతోపాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒకసారిగా బాలికల హాస్టళ్లను విజిట్ చేయాలి. అక్కడే రాత్రి బస చేయాలి. విద్యార్థుల అవసరాలను, ఏమైనా సమస్యలుంటే తెలుసుకుని పరిష్కరించాలి. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలి.

## నేనే క్షమాపణ చెప్పాను..

## మీకు చెప్పడానికి ఏంటి నామోషీ?: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలని సూచించారు. తానే క్షమాపణ చెప్పినప్పుడు... మీకు చెప్పడానికి నామోషీ ఏమిటని ప్రశ్నించారు. తాను మాత్రమే దోషిగా నిలబడాలా? అని ప్రశ్నించారు. వీఐపీ ట్రీట్మెంట్ తగ్గించాలని... కామన్ మేన్ ట్రీట్మెంట్ పెంచాలని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గం కుమారపురంలో గోకులం షెడ్లను పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే, చంద్రబాబు నాయకత్వాన్ని నమ్మి మీరంతా ఓట్లు వేశారని... ఎక్కడ తప్పు జరిగినా స్పందించే గుణం ఉండాలని... అందుకే తిరుపతి తొక్కిసలాట ఘటనపై మనస్ఫూర్తిగా క్షమాపణ కోరానని పవన్ అన్నారు. గోకులాల ద్వారా చిన్న, కౌలు రైతులు లాభపడతారని పవన్ చెప్పారు. వైసీపీ పాలనలో 268 గోకులం షెడ్లను నిర్మిస్తే... ఈ ఆరు నెలల్లో తమ ప్రభుత్వంలో 12,500 షెడ్లను నిర్మించామని తెలిపారు. భవిష్యత్తులో 20 వేల గోకులాలను నిర్మిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో అంబటి పదిన కోరిన అధికారులు పని చేయడం మానేశారని పవన్ మండిపడ్డారు. తనకు అధికారం అంటే అలంకారం కాదని చెప్పారు. ఎవరైనా ఇష్టానుసారం వ్యవహరిస్తే తొక్కి నార తీస్తానని హెచ్చరించారు. 15 ఏళ్లకు తక్కువ కాకుండా కూటమి ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. తనకు డబ్బు, పేరు మీద ఇష్టం లేదని... తనకు బాధ్యత మాత్రమే ఉందని అన్నారు. పిఠాపురం నుంచి జిల్లాల పర్యటనను మొదలు పెడతానని చెప్పారు.

## రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం: చంద్రబాబు

అమరావతి : కొత్త ఏడాదిలో రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అథ్వాన్నంగా మారిందని అన్నారు. తమను నమ్మిన ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందించారని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని చెప్పారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నిర్వహిస్తున్న నరెడ్కో ప్రాపర్టీ షోను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చంద్రబాబు తెలిపారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామని అన్నారు. భూ సమస్యలకు సంబంధించి గతంలో ఎన్నడూ చూడని విధంగా దరఖాస్తులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి కారణమని మండిపడ్డారు. భూ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామని చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ లక్ష్యమని అన్నారు. టీడీఆర్ బాండ్లలో దళ్లులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరని చంద్రబాబు చెప్పారు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారని... పనులకు పాల్పడినవారిని వదిలిపెట్టబోమని... అమరావతిని కాపాడుకుంటామని తెలిపారు. అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తామని చెప్పారు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశామని... అది పూర్తయితే గుంటూరు-అమరావతి పట్టణాలు కలిసిపోతాయని తెలిపారు. దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదని... కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని చెప్పారు. ఒక్క అమరావతినే కాదు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌కు

## కప్పం కడుతున్నందుకే రేవంత్ రెడ్డి ఏమీ

## చేయలేకపోతున్నారా?: బండి సంజయ్

హైదరాబాద్ : కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి కప్పం కడుతున్నందుకే రేవంత్ రెడ్డి వారిని ఏమీ చేయలేకపోతున్నారా? అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మండిపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టైతే అందోళనలు ఎందుకు చేయాలని ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వతంత్ర సమరయోధుడా? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్మును అక్రమంగా కట్టబెట్టారని ఆరోపించారు. ఇప్పుడేమో బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ-రేసులో కేబినెట్ ఆమోదం లేకుండానే విదేశీ కంపెనీకి అత్యవసరంగా కోట్లాది రూపాయలను విడుదల చేయాల్సిన అవసరం ఏం వచ్చిందన్నారు. ఫార్ములా ఈ రేస్‌తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారని, మరి ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని సవాల్ విసిరారు.లొట్టపీసు సీఎం... లొట్టపీసు ప్రభుత్వమని కేటీఆర్ మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. కేటీఆర్‌పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. కేటీఆర్ అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడానికి కారణమేమిటన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ గ్రామాల్లో బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.

## పాడ్‌కాస్ట్‌లో పిఎం మోడీ అరంగేట్రం

మొదటి పేజి తరువాయి

ఒక లక్ష్యం గల వ్యక్తులు కృతకృత్యులు అవుతారని, వ్యక్తిగత ఆకాంక్షలు గలవారు రాజకీయ రంగంలో విఫలం అవుతారని మోదీ అన్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు ఒకరికి అవసరమైన ప్రతిభ గురించిన కామత్ ప్రశ్నకు మోదీ సమాధానం ఇస్తూ, 'రాజకీయాల్లోకి ప్రవేశం సులభమే, కానీ విజయం సాధించడమనేది పూర్తిగా భిన్నమైన సవాల్' అని పేర్కొన్నారు. 'రాజకీయాల్లో విజయం సాధించాలంటే పూర్తి అంకితభావం, మంచి కాలంలో, చెడు కాలంలో ప్రజలతో నిరంతరం మమేకమై ఉండాలి, ఒక జట్టు సభ్యునిగా పని చేసే సామర్థ్యం ఉండాలి. ప్రతి ఒక్కరూ తాము చెప్పేది వింటారని, లేదా తమ వ్యవహారం తీరును అనుసరిస్తారని ఎవరైనా భావిస్తుంటే వారు పొరబడినట్లే. వారు కొన్ని ఎన్నికల్లో గెలవవచ్చు, కానీ వారు విజయవంతమైన నేతగా అవిర్భవిస్తారని గ్యారంటీ లేదు' అని ప్రధాని మోదీ తన పాడ్‌కాస్ట్ అరంగేట్రంలో చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాట సమయంలోని సవాళ్లు, ప్రత్యామ్నాయంగా భారతంలో రాజకీయ రంగ్రప్రవేశించిన సవాళ్ల మధ్య ఆయన పోలిక తెచ్చారు. 'భారత స్వాతంత్ర్య పోరాట సమయంలో విభిన్న నేపథ్యాల వారు పాల్గొని, రకరకాలుగా సేవలు అందజేశారు. కొంత మంది జనానికి విద్యా బోధన చేశారు, ఇతరు ఖద్దరు నేతలో నిమగ్నమయ్యారు, అనేక మంది ఆదివాసీల అభ్యున్నతి కోసం కృషి చేశారు. అయినప్పటికీ వారంతా దేశభక్తి స్ఫూర్తితో సంఘటితం అయ్యారు' అని ప్రధాని మోదీ వివరించారు. 'స్వాతంత్ర్యం తరువాత ఆ వ్యక్తుల్లో కొందరు రాజకీయాల్లోకి ప్రవేశించి, సాలిడేని పరిణతిని, అంకితభావాన్ని, ప్రగాఢ లక్ష్యాన్ని తమతో తీసుకువచ్చారు' అని ఆయన పేర్కొన్నారు. 'వ్యక్తిగత ఆకాంక్షలతో కాకుండా ఒక లక్ష్యంతో రాజకీయాల్లోకి రావడం మంచి వ్యక్తులకు కీలకం' అని ప్రధాని నొక్కిచెప్పారు. 'ఉదాహరణకు మహాత్మా గాంధీని తీసుకోండి. ఆయన గొప్ప వక్త అయి ఉండకపోవచ్చు, కానీ ఆయన వ్యక్తిత్వం, జనంతో అనుబంధం దేశాన్ని సంఘటితం చేసింది. గాంధీ ఎన్నడూ టోపీ ధరించలేదు, కానీ 'గాంధీ టోపీని ప్రపంచం గుర్తుంచుకుంటున్నది. అదే సిసలైన భావ వ్యక్తీకరణ, నాయకత్వ బలం' అని మోదీ అన్నారు. మాటలతో ఆకట్టుకునే 'వృత్తిగత రాజకీయ నేతలు' స్వల్ప కాలం పనికివస్తారని, కానీ చిరకాలం ఉండబోరని ప్రధాని అన్నారు. యువజనుల రాజకీయ ప్రవేశం గురించిన ప్రశ్నకు మోదీ సమాధానం ఇస్తూ, 'దేశానికి సేవ చేయాలనే నిస్వార్థ కాంక్షగల లక్షలాది నిబద్ధులైన యువ రాజకీయ నాయకులు భారత్‌కు అవసరం' అని ఉద్ఘాటించారు. 'రాజకీయాలు ఇవ్వడం, పొందడం, చేయడం గురించి కాదు. అటువంటి దృక్పథం దీర్ఘ కాలం ఉపకరించదు' అని కూడా మోదీ చెప్పారు.

మనిషిని మాత్రమే, దేవుడిని కాను, పొరపాట్లు జరుగుతుంటాయి :- ప్రధాని నరేంద్ర మోదీ జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ ఆధ్వర్యంలోని 'పీపుల్ బై డబ్ల్యుటిఎఫ్' సిరీస్‌లో పాడ్‌కాస్ట్ అరంగేట్రం చేస్తూ, పొరపాట్లు జరుగుతుంటాయని, వాటికి తాను అతీతుడిని ఏమీ కానని చెప్పారు. 'పొరపాట్లు జరుగుతుంటాయి, నేనూ కొన్ని చేసివచ్చు. నేను కూడా మనిషినే. దేవుడిని కాను' అని కామత్‌తో మోదీ అన్నారు. పాడ్‌కాస్ట్ ఆరంభంలో తన భాషా నైపుణ్యం గురించి జెరోధా సహ వ్యవస్థాపకుడు తన భయాన్ని పంచుకుంటూ తనకు 'సరిగ్గా రాని హిందీ' గురించి ప్రస్తావించారు. 'సారీ! నా హిందీ బాగుండకపోతే నన్ను క్షమించండి. నేను దక్షిణాదివాడిని. నేను ఎక్కువగా బెంగళూరులో పెరిగాను. మా అమ్మగారి ఊరు మైసూరు. అక్కడ ప్రజలు చాలా వరకు కన్నడ భాష మాట్లాడతారు. మా తండ్రి మంగళూరు సమీప ప్రాంతం. నేను పాఠశాలలో హిందీ నేర్చుకున్నాను. నాకు ఆ భాషను అంత ధారాళంగా మాట్లాడలేను' అని కామత్ వెల్లడించారు. ప్రధాని మోదీ భరోసాపూర్వకంగా స్పందిస్తూ, "హమ్ దోనో కీ ఐసే హీ చలేగీ' (ఇదే విధంగా కలసి సాగిద్దాం). నేను మీ ముందు కూర్చొని మాట్లాడుతున్నాను, ఒక విధమైన ఆందోళనతో ఉన్నాను. ఇది నాకు సంక్లిష్టమైన సంభాషణ. ఇది నా తొలి పాడ్‌కాస్ట్. మీ ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో నాకు తెలియదు' అని చెప్పారు. రెండు గంటల నిడివి గల ఈ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ తన బాల్యం, విద్య, రాజకీయ ప్రవేశం, ఎదురుదెబ్బలు, ఒత్తిడిని అధిగమించడం, విధాన నిర్మాణం సహా అనేక జ్ఞాపకాలను పంచుకున్నారు. 'మా కుటుంబ సభ్యుల దుస్తులు ఉతుకుతుండేవాడిని. ఆ కారణంగా సరస్సు వద్దకు వెళ్లేందుకు నన్ను అనుమతించేవారు' అని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్'లో ఈ పాడ్‌కాస్ట్ ట్రెయిలర్‌ను పంచుకున్నారు. 'మీ కోసం దీనిని సృష్టిస్తూ మేము ఆనందించినట్లుగానే మీరంతా ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాను' అని ప్రధాని మోదీ రాశారు.

## చైనాలో మరో కలకలం... కొత్త వేరియంట్ తో కలవరం!

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే ఒకసారి కరోనా వైరస్ తో ప్రపంచాన్ని వణికించిన చైనాలో.. ఇప్పుడు తాజాగా మంకీపాక్స్ వైరస్ కొత్త వేరియంట్ కలకలం రేపుతోంది. దీన్ని క్లేడ్ 1బి అని పిలుస్తున్నారు. కాంగో నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడిలో దీన్ని గుర్తించినట్లు చెబుతున్నారు. అతడి క్లోజ్ కాంటాక్ట్స్‌లో నలుగురికి కూడా ఈ కొత్త వేరియంట్ సోకినట్లు చెబుతున్నారు. దీంతో... కరోనా వైరస్ తరహాలో ఇది స్ప్రెడ్ అవుతుందనే ఆందోళనలు మొదలైనట్లు చెబుతున్నారు. ఈ సమయంలో మంకీపాక్స్ లక్షణాలు ఎవరిలోనైనా కనిపిస్తే వెంటనే చెప్పాలని అధికారులు ప్రకటించారని చెబుతున్నారు. ఇదే సమయంలో ఆ లక్షణాలు ఉన్నవారికి దూరంగా ఉంటూ.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వాస్తవానికి మంకీపాక్స్ వైరస్ కొత్త వేరియంట్ ను తొలుత ఫ్రాన్స్ లో కనిపెట్టారు.. ఇప్పుడు చైనాలో మళ్లీ కనిపించిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా చైనాలోని బీజింగ్, టియాజియాంగ్, గ్వాంగ్డాంగ్, తియాంజిన్ వట్టణాల్లో ప్రభుత్వం తరుపున ప్రజలకు అలర్ట్ తో పాటు నియంత్రణ చర్యలు ప్రారంభించినట్లు చెబుతున్నారు. : మంకీపాక్స్ వైరస్ సోకిన వ్యక్తికి చలి, జ్వరంతో పాటు తలనొప్పులు, ఒళ్లు నొప్పులు, చర్మంపై వాపులు వస్తాయని చెబుతున్నారు. తర్వాత కొన్ని రోజుల్లో దద్దుర్లు వస్తాయని.. అనంతరం చర్మం ఎర్రగా కందిపోయి, బొబ్బలు వస్తాయి. ఆ తర్వాత నీటితో నిండిన పొక్కులు వస్తాయి. ఈ లక్షణాలు రెండు నుంచి నాలుగు వారాలు ఉంటాయి. వ్యాక్సిన్..!: వాస్తవానికి మంకీపాక్స్ కి వ్యాక్సిన్ అన్నప్పటికీ.. అక్కడ వేరియంట్లు ఒక్కోసారి ఈ వ్యాక్సిన్ ను తట్టుకోగలవని చెబుతున్నారు. అయితే... దీనిపై మరిన్ని పరీక్షలు జరపాల్సి ఉందని అంటున్నారు. ఇదే సమయంలో.. ప్రస్తుతానికి ఆందోళన చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చైనా చెబుతోంది.

# దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుంది

మొదటి పేజి తరువాయి

ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి హైదరాబాద్ సిద్ధమవుతోందని సీఎం అన్నారు. హైదరాబాద్ ను వరదలు లేని నగరంగా తీర్చిదిద్దాలనుకుంటున్నట్టు చెప్పారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను అనుసంధానించే రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందన్నారు. నైపుణ్యాలు, ఉద్యోగ కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రానికి తీర ప్రాంతం లేదని, అందుకే డ్రైపోర్టు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకు వస్తున్నామని, ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామన్నారు.

తెలంగాణకు తీరప్రాంతం లేకపోవడంతో డ్రై పోర్ట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని సీఎం తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని బందర్ ఓడరేవు ద్వారా ప్రత్యేక రహదారి, రైల్వే కనెక్షన్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఫోర్త్ సిటీ %-% ఫ్యూచర్ సిటీ: హైదరాబాద్‌ను "ఫోర్త్ సిటీ"గా, "ఫ్యూచర్ సిటీ"గా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సీఎం వివరించారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ నగరాలతో పోటీ పడగల నగరంగా దీన్ని అభివృద్ధి చేయాలని ఆయన చెప్పారు. ఫ్యూచర్ సిటీ పూర్తిగా నెట్ రంగంలో కూడిన, కాలుష్య రహిత "నెట్ జీరో సిటీ"గా తయారవుతుందని ఆయన పేర్కొన్నారు.

వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా చర్యలు :- తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో దేశంలోనే ముందున్నదని సీఎం రేవంత్ తెలిపారు. ఇప్పటికే 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీకి ప్రవేశపెడుతున్నామన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్, రోడ్డు పన్ను పూర్తిగా తొలగించడం వలన ఈ రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే, వరదలు లేని నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మూసీ పునరుజ్జీవన ప్రణాళిక :- మూసీ నదిని పునరుజ్జీవింపజేసే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం చెప్పారు. ఈ నది 55 కిలోమీటర్ల మేర మంచినీటితో ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నామని, 2050 వరకు తాగు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్ %-% రైల్వే -: 360 కిలోమీటర్ల పొడవు కలిగిన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంలో ఉందని సీఎం వివరించారు. ORR, RRR లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తామని తెలిపారు. అలాగే, ఈ రింగ్ రోడ్ చుట్టుపక్కల ప్రాంతాన్ని తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఆయన వెల్లడించారు. పరిశ్రమల అభివృద్ధి :- ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుందని సీఎం తెలిపారు. స్కిల్స్ అభివృద్ధి, ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా మారుస్తామని చెప్పారు. గ్రామీణ తెలంగాణ అభివృద్ధి :- ఔటర్ రింగ్ రోడ్ వెలుపల ఉన్న గ్రామీణ తెలంగాణ ప్రాంతాల్లో వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగుల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. పెట్టుబడిదారులకు ఆహ్వానం : - "తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మాతో కలిసి రండి. ప్రపంచంలోనే అత్యుత్తమ వ్యాపార సౌలభ్యాన్ని అందిస్తాం. రండి%"% కలిసి అద్భుతాలు సృష్టిద్దాం" అంటూ సీఎం రేవంత్ రెడ్డి పెట్టుబడిదారులకు ఆహ్వానం పలికారు.

## గ్రామీణ స్థాయి క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నిర్దవెల్లిలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

పోటీలను ప్రారంభించి క్రీడాకారులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ సహాకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్



కేశంపేట(నేటి శుభోదయ): ప్రతి యేటా కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ సహాకారంతో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్యే



అంజయ్య యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. క్రీడల పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులను అభినందించారు. గ్రామీణ ప్రాంతా క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఆదిశగా ప్రతి క్రీడాకారుడు కృషి చేయాలని కోరారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలతోపాటు చదువుల్లో ఉత్తమ ప్రతిభను చూపాలని, నేటి పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే ఆ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ముఖ్యంగా రోజు గంట సమయం పాటు నేటితరం యువత శారీరక శ్రమ, క్రీడలకు కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యానికి పొందేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. గ్రామంలో గొప్పగా క్రీడల పోటీలో నిర్వహించడం సంతోషకరమని, నిర్వాహకుల పనితీరు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, నవీన్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు ప్రేమ్, జమాల్, సాజిద్, రామకృష్ణ, జగన్మోహన్ రెడ్డి, మల్లయ్య, మురళీ, వెంకటేష్, ఫైజాన్ ఖాన్, శేఖర్, సుధాకర్ మరియు ఆర్గనైజింగ్ టీం తదితరులు పాల్గొన్నారు..

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా అయ్యప్ప స్వామి దేవస్థానంలో పెద్ద పడిపూజ నిర్వహించిన బైరెడ్డి, దారపనేని



పామూరు(నేటి శుభోదయ): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భముగా పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి, చిమట కార్తీక్ స్వామి వేద మంత్రాలతో అయ్యప్ప స్వామి దేవస్థానం దద్దరిల్లేలా పెద్ద పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.



మొట్టమొదటిగా విఘ్నేశ్వర స్వామి పూజతో మొదలుపెట్టి, సుబ్రహ్మణ్యస్వామి, మాళికాపుర మాత, నాగదేవత లకు ఘనంగా వేద పండితుల వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాథుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) పర్యవేక్షణలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా పెద్ద పడిపూజ కార్యక్రమం ఆద్యాంతం ఏర్పాట్లను పర్యవేక్షించారు. అయ్యప్ప స్వామి దేవస్థానంలో 18 మెట్లకు ప్రతి మెట్టు కు పడిపూజ వెలిగించి స్వామివారి కృపకు బైరెడ్డి, దారపనేని పాత్రులైనారు. పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని వీక్షించుటకు అయ్యప్ప స్వాములు భారీ ఎత్తున పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద పడిపూజ అనంతరం అయ్యప్ప స్వాములకు, సివిల్ స్వాములకు బైరెడ్డి జయరామిరెడ్డి ఉదయం అల్పాహారం భిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా, మన్నం రమణయ్య, ఓబురి ఏడుకొండలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## కనుల పండుగగా వైకుంఠ ఏకదశి(ఉత్తర ద్వారా దర్శనం )



దమ్మపేట ప్రతి నిది దొడ్డా వినోద్ (నేటి శుభోదయ): స్థానిక మండల పరిధిలో గల మందలపల్లి, దమ్మపేట మధ్యలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో వెంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠ ఏకాదశి (ఉత్తర ద్వారా దర్శనం ) ఏర్పాటు చేసారు. ఉదయం స్వామి వారికీ అభిషేకం, పుష్ప అర్చన అనంతరం స్వామి వారు ఉత్తర ద్వారాం ద్వారా భక్తులకు దర్శనము ఇచ్చారు ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ పసుమర్తి రాంబద్రం మాట్లాడుతా ప్రతి శుక్రవారం ఆలయం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమం లో భక్తులు అందరు పాల్గొనాలి అని కోరారు

## కోకో కోల వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



దమ్మపేట ప్రతి నిది దొడ్డా వినోద్ (నేటి శుభోదయ): స్థానిక మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కోకో కోల కంపనీ ఆధ్వర్యంలో విద్యార్థుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్బంగా మండల కోకో కోల డిస్ట్రిబ్యూటర్ దారా సత్యనారాయణ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కళ్యాణ్ మాట్లాడుతూ సంక్రాతి పండుగ సందర్బంగా కంపనీ వారు ముందుగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని విద్యార్థులు అందరు ఉత్సహం గా పాల్గొన్నారు అని అన్నారు ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాస్టర్,ఉపాధ్యాని ఉపాధ్యాయులు, మరియు డిస్ట్రిబ్యూటర్ దారా సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ కళ్యాణ్, సేల్స్ మెన్ కుక్కడపు రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్‌కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫెడరేషన్ సహకారంతో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ కూకట్‌పల్లి రహదారుల భద్రత మాసోత్సవాలు

సాధనాల వీరేంద్ర (నేటి శుభోదయ): కూకట్పల్లి జనవరి 10, 2025: వివేకానంద నగర్ కాలనీలో ఉన్న భాష్యం స్కూల్, శనివారం 10 జనవరి, రహదారి భద్రత మాసోత్సవాలు 2025 జ్ఞాపకార్థం "బీ ఎ రోడ్ సేఫ్టీ హీరో" అనే థీమ్‌తో ఆకర్షణీయమైన, విద్యాపరమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమైన రహదారి భద్రతా పద్ధతుల గురించి చెబుతూ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఆకర్షణీయమైన రంగస్థల నాటకం. ఈ నాటకం ప్రయాణంలో, ముఖ్యంగా పాఠశాల బస్సులు ఎక్కేటప్పుడు ం దిగేటప్పుడు జాగ్రత్తగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను వివరించింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి యూనిట్ ఎంవీఐ శ్రీనుబాబు, ఇంటర్‌కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ 5కాన్ఫెడరేషన్ సీఈఓ, సముద్రాల కిరణ్, డైరెక్టర్ విజయ్ వర్ధన్ కుదారి, మారుతీ సుజుకీ డ్రైవింగ్ స్కూల్‌కు చెందిన సాయి కుమార్‌తో పాటు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి సహా పలువురు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. తెలంగాణ రోడ్డు రవాణా అథారిటీ కూకట్‌పల్లి యూనిట్ మార్గదర్శకాలతో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంవీఐ శ్రీనుబాబు రోడ్డు ప్రమాదాల గణాంకాలను పంచుకుంటూ ప్రసంగాలను ప్రారంభించారు. "ప్రతి సంవత్సరం, ప్రపంచవ్యాప్తంగా 13 లక్షల పైచిలుకు మంది ప్రజలు రోడ్లపై తమ ప్రాణాలు కోల్పోతున్నారు," అని అతను చెప్పాడు. "ఒక్క భారతదేశంలోనే, రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు 170,000 మరణాలు సంభవిస్తున్నాయి, ఇది మరణాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా మారింది. తెలంగాణలో, గణాంకాలు బాధాకరంగా ఉన్నాయి, గణనీయమైన సంఖ్యలో యువకులు ప్రాణాలు కోల్పోయారు. మనకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. పిల్లలు రోడ్డుపై ఉన్నప్పుడు సురక్షితమైన అభ్యాసాల గురించి తెలుసుకోవాలని, వారు మన సమాజానికి భవిష్యత్తు." రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ కచ్చితంగా తీసుకోవాలని, స్నేహితులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. ఇంటర్




కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫెడరేషన్ యొక్క సిఈఓ సముద్రాల కిరణ్ ఒక ఉద్వేగభరితమైన విజ్ఞప్తిని చేశారు. "రహదారి భద్రత కేవలం ట్రాఫిక్ నిబంధనలను పాటించడమే కాదు, ప్రాణాలను రక్షించడం. రోడ్లపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా, చురుగ్గా ఉండేలా మన పిల్లలకు నేర్పించాలి. రెండు వైపులా చూడటం దాటడానికి ముందు పాదచారుల జీబ్రా క్రాసింగ్‌లను ఉపయోగించడం వంటి సాధారణ చర్యలు ప్రపంచాన్ని మార్చగలవు." "మన రహదారులను సురక్షితంగా ఉండేలా చూసుకోవడం మనందరి బాధ్యత. కలిసికట్టుగా ప్రయత్నం చేయడం ద్వారా ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చు, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించవచ్చు" ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ సురక్షిత సంస్కృతిని పెంపొందించడంలో విద్య పాత్రను ఎంతగానో ఉంటుందని ఆమె చెప్పారు. "భాష్యం స్కూల్‌లో, భద్రతకు ప్రాధాన్యతనిచ్చే బాధ్యతాయుతమైన పౌరులను పెంపొందించడంలో మేము విశ్వసిస్తున్నాము" అని ఆమె చెప్పారు. "మన విద్యార్థులు కేవలం అభ్యాసకులే కాదు మార్పుకు రాయబారులు కూడా. ఈరోజు వారు ప్రదర్శించిన రంగస్థల నాటకం రోడ్డు భద్రతపై వారికి ఉన్న అవగాహనకు నిదర్శనం. మన పిల్లలలో ఈ విలువలను పెంపొందించడం విద్యావేత్తలు, తల్లిదండ్రులుగా మన కర్తవ్యం." పాఠశాలలో నేర్చుకున్న పాఠాలను పటిష్టం చేస్తూ రోడ్డు భద్రత గురించి ఇంట్లో, స్నేహితులతో చర్చించాలని ఆమె ప్రోత్సహించారు. ప్రసంగాల తర్వాత, మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్ నుండి రియాజ్, ట్రాఫిక్ సిగ్నల్‌లను అర్థం చేసుకోవడం, రోడ్లపై సురక్షితమైన ప్రవర్తన యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సమాచారాత్మక పవర్‌పాయింట్ ప్రదర్శనను అందించారు. అతని ఆకర్షణీయమైన విజువల్స్ కీలక సందేశాలను బలోపేతం చేయడంలో సహాయపడ్డాయి. కార్యక్రమం ముగియడంతో ఎంవీఐ శ్రీనుబాబు ఆధ్వర్యంలో హాజరైన వారందరికీ రోడ్డు భద్రతా విధానాలకు కట్టుబడి ఉంటామని హృదయపూర్వక ప్రతిజ్ఞ చేశారు. 9వ తరగతి విద్యార్థినులు అంజలి, హనీషా, దృతలక్ష్మి, హర్షిత్, శ్రీరామ్, రాకేష్, అనుదీప్, శ్రీకర్లను ముఖ్య అతిథులు అభినందించారు. రంగస్థల నాటకంలో వారి అత్యుత్తమ నటనకు సంబంధించి, వారి టీచర్, బయాలజీ ఫ్యాకల్టీ జ్యోత్స్న కల్లా అందించిన కృషి, మార్గదర్శకత్వాన్ని అభినందించారు. భాష్యం స్కూల్ యొక్క ఈ చొరవ రహదారి భద్రత విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి అవసరమైన సమిష్టి కృషిని గుర్తు చేస్తుంది.

## జాతీయరహదారి గగన్ పహాడ్ వద్ద జరుగుతున్న ప్రమాదలను అరికట్టాలి. శీలం తిరుపతి రెడ్డి.

రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): బెంగళూరు జాతీయ రహదారి గగన్ పహాడ్ రోడ్డుపై ప్రతినిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.. గగన్ పహాడ్ రోడ్డు దాటడానికి అండర్ ప్లస్ బ్రిడ్జి మంజూరై రెండు సంవత్సరాలు అవుతున్న ఇక్కడేసిన గొంగడి అక్కడే ఉంది..అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో గగన్ పహాడ్ రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతూ మృతి చెందుతున్నారని శీలం తిరుపతి రెడ్డి డిమాండ్ చేసారు.గత రెండు ఏళ్లలో ఈ రోడ్డుపై పలువురు మృతిచెందగా..!చాలామంది తీవ్రంగా గాయల పాలయ్యారు.గురువారం గగన్ పహాడ్ బస్తీకి చెందిన సూరెడ్డి రవీందర్ రెడ్డి (30) యువకుడు రోడ్డు దాటుతూ కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.గ్రామస్తులు విసుగు చెంది శుక్రవారం జాతీయ రహదారి గగన్ పహాడ్ రోడ్డుపై పెద్ద ఎత్తున బైఠాయించి రోడ్డును ఇరువైపుల దిబ్బంధం చేశారు.దీంతో అరంఘర్ నుంచి శంషాబాద్ కు ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయం తెలుసుకున్న శంషాబాద్ సీఐ హుటాహుటిన అతి కష్టం మీద గగన్ పహాడ్ చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు మాకు తెలుసు అని,పరిష్కారం కోసం అధికారతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.మంజూరైన అండర్ ప్రాస్ బ్రిడ్జి పనులు మొదలయ్యే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో సంక్రాంతి పండుగ అయిపోయిన తర్వాత సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గ్రామ ప్రజలను ఒప్పించారు.దీంతో శాంతించిన గగన్ పహాడ్ గ్రామ ప్రజలు శాంతించి రాస్తారోకోను



విరమించారు.దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.కిలోమీటర్ల వరకు స్తంభించిన ట్రాఫిక్ ను క్లియర్ చేయటానికి పోలీసులు ముప్పు తిప్పలు పద్దారు. బెంగళూరు జాతీయ రహదారి గగన్ పహాడ్ రోడ్డుపై ప్రతినిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.. గగన్ పహాడ్ రోడ్డు దాటడానికి అండర్ ప్లస్ బ్రిడ్జి మంజూరై రెండు సంవత్సరాలు అవుతున్న ఇక్కడేసిన గొంగడి అక్కడే ఉంది..అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో గగన్ పహాడ్ రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతూ మృతి చెందుతున్నారు.గత రెండు ఏళ్లలో ఈ రోడ్డుపై పలువురు మృతిచెందగా..!చాలామంది తీవ్రంగా గాయల పాలయ్యారు.గురువారం గగన్ పహాడ్ బస్తీకి చెందిన సూరెడ్డి రవీందర్ రెడ్డి (30) యువకుడు రోడ్డు దాటుతూ కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.గ్రామస్తులు విసుగు చెంది శుక్రవారం జాతీయ రహదారి గగన్ పహాడ్ రోడ్డుపై పెద్ద ఎత్తున బైఠాయించి రోడ్డును ఇరువైపుల దిబ్బంధం చేశారు.దీంతో అరంఘర్ నుంచి శంషాబాద్ కు ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయం తెలుసుకున్న శంషాబాద్ సీఐ హుటాహుటిన అతి కష్టం మీద గగన్ పహాడ్ చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు మాకు తెలుసు అని,పరిష్కారం కోసం అధికారతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.మంజూరైన అండర్ ప్రాస్ బ్రిడ్జి పనులు మొదలయ్యే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో సంక్రాంతి పండుగ అయిపోయిన తర్వాత సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గ్రామ ప్రజలను ఒప్పించారు.దీంతో శాంతించిన గగన్ పహాడ్ గ్రామ ప్రజలు శాంతించి రాస్తారోకోను విరమించారు.దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.కిలోమీటర్ల వరకు స్తంభించిన ట్రాఫిక్ ను క్లియర్ చేయటానికి పోలీసులు ముప్పు తిప్పలు పద్దారు.

## మాచర్ల తహాశీల్దార్ బి కిరణ్ కుమార్ కు ఘన సత్కారం



(నేటి శుభోదయ): 10 జనవరి పల్నాడు జిల్లా మాచర్ల : పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల తహాశీల్దార్ గా ది.09-01-2025 న నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి కిరణ్ కుమార్ ను దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు శాలావాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల నూతన తహాశీల్దార్ గా బి. కిరణ్ కుమార్ రావడం గర్వంగా ఉందని, మాచర్ల పట్టణంలో గ్రామాలలో ఉన్న ఇండ్ల స్థలములు భూసమస్యల పరిష్కారానికి తహాశీల్దార్ కృషి చేయాలని కొందరు ఈ పట్టణంలో ఇండ్ల స్థలాలు పొలాలు ఇప్పిస్తామని సంఘాలు సభ్యతాల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తూ డబ్బులను దండుకుంటున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదవారికి ప్రభుత్వమే స్థలాలను సంక్షేమ పథకాలను



అందిస్తుందని అర్హులైన పేదవారు స్థలాలు పొలాలు సంక్షేమ పథకాల విషయంలో ప్రత్యక్షంగా అధికారులను సంప్రదించి విన్నవించుకోవచ్చని తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాచర్ల మాజీ పట్టణ అధ్యక్షులు కందుల రవికుమార్,దళిత సీనియర్ నాయకులుకడియం అన్నారావు, కుక్కమూడి యాకోబు, పశువేముల గ్రామసర్పంచ్ కర్రా చిన రంగయ్య తదితరులు ఉన్నారు

## వ్యాధి బారిన పడుతున్నాము బాబోయ్ మమ్మల్ని రక్షించండి

బొల్లాయి సెంటర్లోని కొంతమయంగా కనిపిస్తున్న రహదారి



(నేటి శుభోదయ): 10 జనవరి పల్నాడు జిల్లా వినుకొండ : దోమల బెడదలతో నీళ్లు కూడా కలిసితమవుతున్న పట్టించుకోని పంచాయతీ అధికారులు మా ఊరిని బాగు చేయండి బాబోయ్ పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండల పరిధిలోని మేళ్ల వాగు గ్రామంలో రహదారి నీళ్లకుంటల తలపించేలా ఉంది బురదతో కూడిన నీరు రోడ్డుకు చేరడంతో రాకపోకలు చాలా ఇబ్బంది అవుతున్నాయి ఎన్నో వందల కి వెహికల్స్ కానీ ట్రావెల్స్ కానీ వెళ్తున్న అభివృద్ధి గృహాలల్లో పడుతుంటే దాని నుండి వచ్చే దుర్వాసనకు గొప్ప వ్యాధులు వస్తాయి అని భయపడంతులు అవుతున్నాము స్థానిక ప్రభుత్వ విప్ వినుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఇప్పటికైనా స్పందించి వేళ్ళవాగు రహదారిని పట్టించుకోని వ్యాధి బారిన పడకుండా చేయాలనే మేళ్ల వాగు ప్రజలు కోరుతున్నారు మీరు మమ్మల్ని





పట్టించుకోకపోతే మేము పూర్తిస్థాయిలో వ్యాధులు బారిన పడే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు జనసేన సమన్వయకర్త అయిన కొంజేటి రాయల్ ఎవరైనా మా గ్రామాన్ని పట్టించుకోని



గ్రామంలో ఉన్న రహదారిలో ఏర్పాడి న మురుగునీటిని తొలగించి మా ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా వినుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జీవి ఆంజనేయులకు మా గోడు వినిపిస్తామని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా స్పందించి మా గ్రామంలో మురుగునీటిని తొలగించండి మమ్ములను రక్షించండి అని లబోదిబోమంటున్న గ్రామస్తులు

## ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్ట్రోకింగ్ కామెంట్స్



(నేటి శుభోదయ): 10 జనవరి పల్నాడు జిల్లా వినుకొండ: వినుకొండ: కొండ్రముట్లలో మినీ గోకులం ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో 2047 కల్లా దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఏపీ: జీవీ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో పల్నాడు, ప్రకాశం, రాయలసీమ సస్యశ్యామలం: జీవీ రెండు నదులతో రెండు పంటలు పండించుకునే మంచి రోజులు దగ్గర్లోనే ఉన్నాయి: జీవీ బొల్లాపల్లి రిజర్వాయర్ వినుకొండలో రావడం మా అదృష్టం: జీవీ పల్నాడు అంతా ఊరురా నీరిచ్చి పంటలు పండించుకునే అవకాశం లభిస్తుంది: జీవీ వైకాపా పాలనలో అవినీతి, దోపిడీ తప్ప ప్రగతి ఊసెరగని రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి పరుగులు: జీవీ సంక్రాంతి తర్వాత ప్రజల్లోకి వస్తా అంటున్న జగన్ వచ్చి ఏం మాట్లాడతారు? పోలవరం, అమరావతి శరవేగంగా పూర్తి అవుతున్నాయని చెబుతారా?: జీవీ మాకు చేతగానివి చంద్రబాబు చేసి చూపిస్తున్నారని జగన్ చెబుతారా?: జీవీ జగన్ పాలనలో అవినీతితో దుర్మార్గంగా దోచుకున్నారు తప్ప పేదలను పట్టించుకోలేదు: జీవీ గోకులాలతో చిన్న, సన్నకారు రైతులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు ఆర్థిక ప్రగతి: జీవీ పేదలకు ఉపయోగపడే గోకులాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణ పొందాయి: జీవీ





## అంగ రంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



(నేటి శుభోదయ): 10 జనవరి పలనాడు జిల్లా కారంపూడి: అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలను కారంపూడి మండలం, పేటసన్నిగండ్ల సింగరట్ల లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో ధర్మకర్త గుండాల శ్రీనివాసరావు, కార్యనిర్వహణ అధికారి సిహెచ్ నాగిరెడ్డి, చప్పిడి రాము ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు స్వామివారికి పట్టు వస్త్రము సమర్పించారు. దేవాలయంలో కుటుంబ సమేతంగా గ్రామంలో భక్తులు పాల్గొని ఘనంగా పూజ కార్యక్రమాలు చేశారు.అనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# నేతాజీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతాజీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. శుక్రవారం పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. విజేతలు: ప్రథమ బహుమతి: మనీషా ద్వితీయ బహుమతి: షిపు, హరితతృతీయ బహుమతి: శ్రీ జ్యోతి, జ్యోతి 62 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరికీ బహుమతులు అందించామని చెప్పారు. ఉన్నతమైన స్థానాలను పొందేందుకు పోటీ ఆవశ్యకమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సంస్కృతిక కార్యదర్శి గొంట్యాల శ్రీనివాస్, కిషోర్ రెడ్డి, చిన్న, ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు మమత, మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఖైరతాబాద్ జలమండలి కార్యాలయంలో మణికొండ మున్సిపల్ నేతల నీటి కష్టాలు వెల్లడి



గండిపేట ప్రతినిధి(నేటి శుభోదయ): మణికొండ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసి కట్టుగా ఖైరతబాదు వద్ద గల జలమండలి కార్యలయానికి వెళ్లి జలమండలికి సంబంధించిన ప్రజా సమస్యలపై ప్రత్యేకించి 1. స్థానిక ప్రజల అవసరం మేరకు మంచి నీటి సరఫరా లేదనీ వారు ఎదుర్కుంటున్న మంచి నీటి సమస్య పరిష్కారం కొరకు. 2. రాబోయే ఎండా కాలంలో నీటి ఎద్దడి తట్టుకొని, పరిస్థితికి తగ్గట్టు నీటి సరఫరా ట్యాంకర్ లను ఏర్పాటు చేసుకోవాలని. 3. ఖిజ్రా కాలనీ, గోల్కొండ హిల్స్, నెక్నంపూర్, నెమలి నగర్ తది తర ప్రాంతాలలో నీటి సరఫరా పైప్ లైన్లు పూర్తిగా ఏర్పాటు చేయాలని. 4. అల్కాపూర్ స్పోర్ట్స్ పార్క్ లో గల 2.5 ఏం.ఎల్.డి మరియు కృష్ణా రెడ్డి నగర్ 0.5 ఏం.ఎల్.డి సామర్థ్యం గల రిజర్వాయర్ లు నిరూపయోగంగా ఉన్నవని, సామర్థ్యం మేర నీటి సరఫరా జరుగడం లేదనీ. 5. నెమలి నగర్ లో రిజర్వాయర్ కట్టడానికి స్థలం ఉన్నను కట్టలేదని. 6. ప్రజల వద్ద నుండి డ్రైనేజీ సిస్తు వసులు చేయడం మాత్రమే జలమందలికి తెలుసని అందుకు తగ్గట్టు ప్రజా సౌకర్యార్థం పనులు జరపకుండా మునిసిపాలిటీ వారిపై నెట్టడం. పై విషయాలన్నీ జలమండలి అధికారి మయాంక్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈ.డి) దృష్టికి తీసుకెళ్ళడం మరియు ప్రజా సౌకర్యార్థం పనులు మెరుగు పరచాలని పిర్యాదు చేయడమైనదనీ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలిపినారు, ఇట్టి కార్యక్రమంలో కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీధి నరేందర్, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, ఆరీఫ్ మొహమ్మద్, అష్ఫాక్ అలి, సుమనళినీ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో హెచ్ ఆర్ డి సి ఎల్ రేడియల్ రోడ్డులో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ ప్రతినిధి(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ 12వ వార్డులో గల హెచ్ ఆర్ డి సి ఎల్ రేడియల్ రోడ్డులో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ శ్వేతా కిరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, శైలజ, కావ్య శ్రీరాములు, లావణ్య నరేష్, వందన, పద్మ రావు, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్ , డిఈ శివ సాయి, ఏఈ సంజయ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, మరియు నాయకులు మల్లేష్ రవికాంత్ రెడ్డి , లక్ష్మి శ్రీ ,బాల్రెడ్డి, కుమార్, అఖిల్, రమేష్, కస్తూరి శ్రవణ్, జగన్, శరత్, శ్రీనివాస్, నిలేశ్ , శ్రవణ్, భారత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన దండు ఇస్తరి



శంషాబాద్ ప్రతినిధి(నేటి శుభోదయ): ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి కనకమామిడి వెంకటేశ్వర దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. జరగాలని కోరుకుంటూ దేవాలయంలో నిర్వహించిన పూజలో ఆయన ప్రత్యేకంగా పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి నాడున ప్రతి హిందువు ముక్కోటి ఏకాదశి పూజా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందాలని దండు ఇస్తారి పేర్కొన్నారు. ముక్కోటి ఏకాదశి నాడు పూజలు నిర్వహించి భగవంతుని వేడుకుంటే కోరిన కోరికలు తీరుతాయని ఇస్తారి అన్నారు.శంషాబాద్ మున్సిపల్, మండలం లోని అను దేవాలయాల్లో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి పూజా కార్యక్రమాలకు దండు ఇస్తారు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. నూతన సంవత్సరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు దండు ఇస్తారు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు భగవంతుడు ఆయురారోగ్యాలు ఆయుష్షు అష్టైశ్వర్యాలు కలిగించాలని ఆయన కోరుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామం వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

**ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనం తిలకించి తరించిన భక్తజనం.**

**వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం.**

**రామనామ స్మరణలతో మారు మోగిన భద్రాద్రి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం , జనవరి 10, (నేటి శుభోదయ), భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేద పండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తుల తో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించారు. వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి మాధురి రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లందు, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐటిడిఎ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ దంపతులు, ఎఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్. దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు. గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చ కులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్త రామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్త రామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠ రాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్ర మూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమం త్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలు ప్రారంభం.



## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

# డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ ప్రతినిధి(నేటి శుభోదయ): తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ఆధ్వర్యం లో శంషాబాద్ మున్సిపాలిటీ లో 80 లక్షల వ్యయం తో నిర్మించబడిన ఉచిత డయాలిసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరై సెంటర్ ను ప్రారంభించారు , ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఎవరైనా డయాలసిస్ పేషెంట్ ఉంటే డయాలసిస్ సెంటర్లో ఉచితంగా డయాలసిస్ చేయించుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఆస్పత్రులను సంప్రదిస్తే డయాలసిస్కు లక్షల రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని తెలంగాణ డయాలసిస్ రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులు ఖర్చు చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత డయాలసిస్ సెంటర్లో డయాలసిస్ చేయించుకోవాలని ఆయన సూచించారు. రే కాడితేనే కానీ డొక్కాడని నిరుపేదలు డయాలసిస్ బారినపడి సకాలంలో డయాలసిస్ అందక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నై లక్షల రూపాయలు వెచ్చించి డయాలసిస్ సెంటర్ ను ఉచితంగా ఏర్పాటు చేసిందని దీన్ని ప్రతి ఒక్క సద్వినియోగం చేసుకోవాలన్నారు.వారితో పాటు ఈ కార్యక్రమం లో శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ లు కో అప్షన్ మెంబర్లు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇంటి నిర్మాణంలో గాయపడిన బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలి సిపిఐ డిమాండ్



గండిపేట ప్రతినిధి(నేటి శుభోదయ): బండ్లగూడ జాగిర్ నిర్మాణ సంస్థలో సెంట్రింగ్ కూలి గాయపడ్డ కార్మికులకు 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, నిర్మాణంలోసేఫ్టీ మెజర్మెంట్ చూసుకో కుండా, సరైన ఇంజనీరింగ్ వ్యవస్థ ఏర్పాటుచేయకపోవడం వలన ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య డిమాండ్ చేశారు. గండిపేట మండలం,బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఒక భారీ భవనంలో సెంట్రింగ్ కుప్పకూలి కార్మికులకు తీవ్ర గాయాలు అయిన ఘటన స్థలాన్ని సిపిఐ గండిపేట మండల కార్యదర్శి పి స్వామి ఆధ్వర్యంలో పరిశీలిస్తున్న సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు మరియు రాజేంద్ర నగర్ నియోజకవర్గ కన్వీనర్ పుస్తకాలు నర్సింగ్ రావు గారు మరియు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్యలు మాట్లాడుతూ... కార్మికులకు రక్షణ కల్పించడంలో మరియు సరైన ఇంజనీరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం వలన నిర్మాణ సంస్థలో ప్రమాదం జరిగిందని అన్నారు. దీనికి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించి గాయపడిన కార్మికులకు రూ. 10 లక్షల నష్టపరిహారం చెల్లించడంతోపాటు పూర్తి వైద్యాన్ని యాజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు, నిర్మాణంలో సరైన నిర్మాణ పద్ధతులు పాటించకుండా నిర్లక్ష్యంగా ఉన్న భవన నిర్మాణ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మరియు అన్ని రకాల భవన నిర్మాణ అనుమతులను పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు. వలస కార్మికుల చట్టాన్ని కూడా అమలు చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించినదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా మున్సిపల్, అధికారులు లేబర్ అధికారులు సరైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలపై గండిపేట, రాజేంద్రనగర్ మండలాల్లో అన్ని నిర్మాణ సంస్థలో కార్మికుల సమస్యలను పరిశీలించి ఆందోళన చేపడుతామని అన్నారు. కార్మికుల హక్కుల రక్షణకు కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీ కార్మిక సంఘం అండగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ - మాజీ మండల కార్యదర్శి బాబు రావు, సీనియర్ నాయకులు సత్తయ్య, ఏఐటీయూసీ మండల నాయకులు డి. శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.



# చైనా వైరస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**ఎత్ బార్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకగూడెం బిక్షపతి**



మొయినాబాద్ జనవరి 10 ( నేటి శుభోదయం) : చైనా వైరస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎత్ బార్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు నేటి శుభోదయ దిన పత్రిక తో మాట్లాడుతూ....చైనాలో ప్రబలిన వైరస్ పట్ల ప్రజలేవ్వరూ కూడా ఆందోళన పడోద్దన్నారు. సాధారణ ఫ్లూ, జలుబు లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించే అలవాటును కొనసాగించాలన్నారు. పుష్కలంగా నీరు తాగలన్నారు. పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. షేక్ హ్యాండ్ వద్దన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మొద్దన్నారు. ఇంటిని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలంతా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. గోరు వెచ్చని నీళ్ళు తాగలన్నారు. చలికాలం దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనారోగ్యానికి గురైన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రజలంతా చైనా వైరస్ పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా వైరస్ పట్ల నిర్లక్ష్యం వహించోద్దన్నారు. వైరస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు.

# విద్యుత్ చౌర్యం చేస్తే కఠిన శిక్షలు, జరిమానాలు ఖాయం

**ఈ ఈ హైమావతి**



పామూరు(**నేటి శుభోదయ**): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో విద్యుత్ చౌర్యం పై విజిలెన్స్ దాడులు పామూరు మండల పరిధిలోని, విజిలెన్స్ ఈ ఈ హైమావతి మరియు కనిగిరి ఈ ఈ వీరయ్య ల అధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు .విజలెన్స్ ఈ ఈ హైమావతి తనీఖీల వివరాలను వివరించారు.సిబ్బంది మొత్తం 23బృందాలుగా ఏర్పడి 720 సర్వీసలను తనీఖి చేసినట్లు తెలిపారు. ఇందులో 62మంది అధిక లోడ్ లు వాడుతున్నట్లు గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి, విద్యుత్ చౌర్యం చేస్తున్న 8మంది పై కేసులు నమోదు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.కనిగిరి ఈ ఈ మాట్లాడుతూ వినియోగదారులు విద్యుత్ ను అక్రమం గా వినియోగించినచో అలాంటివారు చట్టప్రకారం శిక్షార్హులవుతారని వారు హెచ్చరించారు. ముఖ్యంగా వినియోగదారులు వారి యొక్క బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించవలసిందిగా సూచించారు. మరియు పి ఎం సూర్యఘర్ పథకంను ప్రతి ఒక్కరు వినియోగించుకోవలసిందిగా కోరారు.ఈ తనీఖలలో పాముర డిప్యూటీ ఈ ఈ డివి క్రిష్ణారెడ్డి,కనిగిరి డిప్యూటీ ఈ ఈ ఉమాకాంత్ మరియు అన్ని మండలాల ఏఈలు పాల్గొన్నారు

# ఆపద్బాంధవ సేవా సమితి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవుపల్లి టీఎన్జీవోఎస్ కాలనీలో గల వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో ఆపద్బాంధవ సేవా సమితి ఆధ్వర్యంలో జయదేవ్ ఆసుపత్రి నిర్వాహకులు ఉచితంగా మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆపద్బాంధవ సేవాసమితి అధ్యక్షులు కొప్పుల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా క్యాంపుకు ప్రజల్ని విశేష స్పందన లభించింది. వచ్చిన ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి నా డాక్టర్లు మందులను పంపిణి చేసారు. అలాగే అవసరమైన వారికి సర్జరీలు రాశారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన జయదేవ్ ఆసుపత్రి నిర్వాహకులకుసేవాసంతి అధ్యక్షుడు రవీందర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జయదేవ్ ఆసుపత్రి సేవలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని ఆసుపత్రిలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నట్లు డాక్టర్లు పేర్కొన్నారు. ఆపద్బాంధవ సేవాసమితి సభ్యులతో పాటు డాక్టర్ ప్రవల్లిక పిఆర్ఓ శివకుమార్. సేవా సమితి సభ్యులు జి బల బలరాం,హేమంత్, పాండు హైలేష్, ప్రజలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ హయాంలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలి

## మున్సిపాలిటీ కన్వీనర్ డా,, పత్య నాయక్

**(నేటి శుభోదయ):** జనవరి-10 ఆమనగల్లు:ఆమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా మిగిలిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం మరియు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాలను వెంటనే పూర్తి చేయాలని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా,,పత్య నాయక్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జూనియర్ కళాశాల భవనానికి రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనానికి నాలుగు కోట్ల యాభై లక్షలు గత ప్రభుత్వ హయాంలో మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 13 నెలలు కావస్తున్న వాటిని పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. ఇకనైనా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జోక్యం చేసుకొని ఆ పనులను వెంటనే పూర్తి చేసి జూనియర్ కాలేజీ భవనాన్ని,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును వినియోగంలోకి తెచ్చి అటు విద్యార్థులకు గానీ ఇటు ఆమనగల్లు చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తూ ఎమ్మార్వోకు వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీను నాయక్,మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్,మాజీ వార్డ్ మెంబర్ వస్పుల సాయిలు,కమటం వెంకటయ్య,సురేందర్ రెడ్డి,యూత్ వింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్,ఎనుమల్ల రమేష్,మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్,ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయక్,ఈశ్వర్ నాయక్,మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య,తోట కృష్ణ యాదవ్,సైదులు గౌడ్,కొమ్ము ప్రసాద్,జంతుక కిరణ్,నాగిళ్ళ జగన్,వరికుప్పల గణేష్,మహేష్ నేత,శ్రీరాములు,దార యాదయ్య,శివ,బయ్య దేవేందర్,గణేష్ నాయక్,పల్లె గిరి,కుమార్,విక్రమ్, జంగయ్య, మాల్యా నాయక్,మణిపాల్,మహేష్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఇరుముడి ప్రియనే శరణం అయ్యప్ప

## శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): అయ్యప్ప స్వామి దర్శనార్థం శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఎట్టిబొడ నుండి మండల దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు నాయిని వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమల యాత్రకు బయల్దేరారు. ఎట్టిబొడ గ్రామం సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి నాడు ఇరుముడులు కట్టుకుని స్వామియే శరణం అయ్యప్ప అను నినాదాలతో భక్తి శ్రద్ధల మధ్య అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకుని భక్తులకు అన్నప్రసాధ వితరణ నిర్వహించారు. ఎలాంటి భయానక ప్రాణాంతక వైరస్ లు భారత దేశంలో వ్యాపించకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించేలా కరుణ చూపు అయ్యప్ప అంటూ యాత్రను ప్రారంభించారు. వారి యాత్ర దిగ్విజయంగా కొనసాగాలని అత్తాపూర్ డివిజన్ బీజేపీ ప్రధానకార్యదర్శి సాయి యాదవ్ కోరుకున్నారు. శబరిమల యాత్రకు వై కిరణ్ చారి, వై రవీంద్ర చారి, వై, మనీంద్ర చారి, వీ హనుమంతు, పీ, హర్షిత్ చారి, ఎం, శ్రీధర్, బీ, రాహుల్, బీ, విజయ్ మోహన్. ఎస్, నవీన్, తదితర అయ్యప్ప స్వాములు బయల్దేరగా భక్తులు వారి ముదుపులను అయ్యప్ప స్వాములకు అప్పజెప్పి సాగణంపారు

# క్రీడలతో శారీరక,మానసిక ఉల్లాసం

## ఎల్.హెచ్.పి.ఎస్ దశరథ్ నాయక్



**(నేటి శుభోదయ):** జనవరి:10 కడ్తాల్:మండలంలోని సలార్ పూర్ గ్రామపంచాయతీలో సలార్ పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామీణ యువత క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం సంతోషకరమని అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా టోర్నమెంట్ నిర్వాహకులు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, పంతు నాయక్,సాయిలు,నాయకులు బాబా,జంగయ్య,కుమార్,నరేష్, క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి వ్యక్తులు అరెస్ట్

## రూ.45 వేల విలువ చేసే 1.5 కేజీల గంజాయి పట్టివేత

### హెూండా యాక్టీవ వాహనం, 03 సెల్ ఫోన్ లు స్వాధీనము

### మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య




మహబూబాబాద్/కురవి(నేటి శుభోదయ) : గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య చెప్పారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం కురవి, ఖమ్మం రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర కురవి ఎస్సై గంద్రాతి సతీష్ తన సిబ్బంది తో వాహన తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి పోలీస్ వారిని చూసి తప్పించుకొనే ప్రయత్నం చేయగా అనుమానం తో అతనిని పట్టుకొని పోలీస్ వారు తనిఖీ చేశారు. మాధవపురం తూర్పుతండా కు చెందిన కట్ల మహేష్ దగ్గర వున్న బ్యాగ్ లో గంజాయి కనిపించి తూకం వేయగా 1.5 కేజీ గా ఉందని తెలిపారు. చింతూరు నుండి ద్విచక్ర వాహనం పై కురవికి గంజాయి తరలించి చిన్న చిన్న పాకెట్స్ గా చేసి కురవి, మహబూబాబాద్ లలో అమ్ముటకు తీసుకొచ్చిన అని తెల్పిన్నారు. వీరి దగ్గర నుండి రూ. 45 వేల విలువ గల 1.5 కేజీ గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, 03 సెల్ ఫోన్స్ స్వాధీన పర్చుకొని కేసు దర్యాప్తు లో భాగంగా నిన్నటి రోజున కట్ల ఉమేష్ ని అరెస్ట్ చేసి రిమాండ్ పంపగా శుక్రవారం అంగోత్ రాములు ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించ్చినట్లు రూరల్ సీఐ సర్వయ్య తెల్పిన్నారు. అంగోత్ రాములు పై గతంలో 4 గంజాయి కేసులు ఉన్నట్లు తెలిపినారు. ఈ తనిఖీ లలో సిబ్బంది ఏఎస్సై వెంకన్న, హెచ్చి వెంకటయ్య, పీసీ బద్రు, నరేష్, హరిబాబు, గణపతిలు పాల్గొన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసిన, తాగిన కఠిన చర్యలు తప్పవని, గంజాయి సమాచారం ఉంటే పోలీస్ వారికీ తెలియచేయాలని కోరారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**(నేటి శుభోదయ):** జనవరి-10 ఆమనగల్లు: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తన సతీమణి మాధవి దంపతులతో పాటు కుమారుడు కృష్ణవంశీధర్ లతో కలిసి తిరుమలశ్రీవెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేను అర్చకులు శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి సేవలో పాల్గొని రాష్ట్ర ప్రజల కోసం, రాష్ట్ర ప్రయోజనాల శ్రేయస్సు కోసంప్రార్థించారు.

# చిలుకూరు బాలాజీ సన్నిధిలో దర్శనం చేసుకున్న చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య



మొయినాబాద్ జనవరి 10 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన చిలుకూరి బాలాజీ దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు మొయినాబాద్ మండలంలోని చిలుకూరు గ్రామ రెవెన్యూ లో ఉన్న చిలుకూరు బాలాజీ దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ పంతులు మాట్లాడుతూ చిలుకూరులో ఒకటే ద్వారం తూర్పు ద్వారం ఉండడంతో భక్తులందరూ స్వామివారినీ దర్శించుకునేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు వైకుంఠ జీవాత్మ, పరమాత్మ, జై మాతి, ఆయుషు, ఐశ్వర్యం ఆ దేవుడు అనుగ్రహించి జీవాత్మ పరమాత్మ వైకుంఠనికి దారినిచ్చి తీసుకుపోయేటట్టు అనుగ్రహించాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శించుకున్న భక్తులందరికీ ఎల్లవేళల స్వామి వారి ఆశీస్సులు ఉండాలని అదేవిధంగా చేవెళ్ల నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో వెలగాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు ఏకాదశి శుభాకాంక్షలు ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు బాలాజీ శివాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్, కన్నయ్య స్వామి , భక్తుడు పవన్ కుమార్,టీపీసీసీ షాబాద్ దర్శన్, చిలుకూరు ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి, జొన్నాడ సత్యనారాయణ,సురంగల్ పిఏసిఎస్ చేర్మెన్ మందడి చంద్ర రెడ్డి,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాటి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ బాబు,బాకారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదాపూరం విజయరాజ్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. బైట్ చిలుకూరి బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్

# శ్రీ మదన వేణుగోపాలుడి నామస్మరణతో మారుమోగిన పామూరు మాడవీధులు

## గిరిరాజు రాజే అంటున్న భక్తులు

పామూరు(**నేటి శుభోదయ):** హిందువులు అతి పవిత్రంగా భావించే వైకుంఠ ఏకాదశి వేడుకలు చారిత్రాత్మక ఆలయం కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి



ఆలయం, శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి ఆలయాల్లో ఈవో గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఆలయ సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో వైభవంగా స్వామివార్ల ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. వేకువజాము నుంచి వేద పండితులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందించారు.





### భక్తులను అలరించిన కోలాటం, నృత్యాలు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ మదన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కోలాటాలు, నృత్యాలు భక్తులను ఆనంద డోలికల్లో తెలియాడేటట్లు చేసినట్లు స్థానికులు తెలిపారు.

### అబ్బురపరిచిన ఆలయ అలంకారాలు



గతంలో ఎన్నడు లేని విధంగా వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన వివిధ రకాల పూలతో ఆలయాలను, స్వామివార్లను, ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించడం జరిగింది. అనంతరం పామూరు మాడవీధులలో స్వామివారిని మేళ తాళాలతో, భాజా భజంత్రీలతో టపాకాయల మోతలతో ఊరేగింపు నిర్వహించారు. గత చరిత్రలో ఎన్నడు లేనివిధంగా వేడుకలను నిర్వహించిన ఈవో గిరిరాజు నరసింహ బాబును గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, బండ్ల నారాయణ, కొండిశెట్టి రమణయ్య, ఎన్ సాంబయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, పందిటి హరీష్, ఉమ్మడిశెట్టి శ్రీను, జంకాల నరేష్, గుత్తి రాజా, కావిటి సుబ్బయ్య, యోగి రెడ్డి, ఈర్ల సత్యం నారాయణస్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా వెంకటేశ్వర స్వామి వైభవం, విష్ణు సహస్రనామ పారాయణం



నేరేడ్ మెట్, జనవరి 10(నేటి శుభోదయ ప్రతినిధి ): ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్



బృందావన్ గార్డెన్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం లో భాగంగా సుప్రభాత సేవ తోమాల సేవ అర్చన సాయంత్రం స్వామివారి కళ్యాణం డోలోత్సవం పవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి. సుమారు 3000 మంది భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు .కార్యక్రమానికి విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి తన అనుగ్రహాన్ని భక్తులకు వినిపించారు. విష్ణు సహస్రనామ పారాయణం ప్రాసస్థ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్లు శ్రవణ్, గున్నాల సునీత యాదవ్ ,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ ,జగదీశ్వర్ రావు ,మండలి రాధాకృష్ణ యాదవ్, విజయ్ కుమార్ దుర్గారాం తదితరులు పాల్గొన్నారు దర్శనం శర్మ వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు

# అంబరానంటిన సంక్రాంతి సంబరాలు సెయింట్ జోన్స్ హై స్కూల్..



నేటి శుభోదయ10(జనవరి ). పల్నాడు జిల్లా కారంపూడి: మండలంలో స్థానిక సెయింట్ జాన్స్ హై స్కూల్ సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగినవి. ఆచారాలు సంప్రదాయాలు విలువలు కనుమరుగైపోతున్నాయి. అలాంటిది భవిష్యత్ తరాలకి ఏమి విలువలు నేర్పిస్తున్నాము అని తెలిసే విధంగా సంక్రాంతి సంబరాలు పల్లెటూరు వాతావరణం వస్త్రాలు అలంకరణ హిందూ సంప్రదాయాలు అర్థమయ్యేలాగా ఈ పెద్ద పండుగను మూడు రోజులు జరుపుకునే విధంగా భోగిలో నాడు భోగి మంటలతో సంక్రాంతి నాడు కాంతి వెలుకలతో కనుమ నాడు పశువులను పూజించటం అనే సంప్రదాయాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ రెవరెండ్ మర్రి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పండగ పండగ ఒక్క సంప్రదాయాలు ఆచారాలను విలువను తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం భోగినాడు జరుపుకునే





సంప్రదాయాన్ని పాత జ్ఞాపకాలను భోగి మంటలు వేసి వచ్చే వెలుగును జీవితం మార్చుకోవాలని అనే భోగిమంటలు వేసి భోగి పళ్ళు పిల్లల మీద పోసి వారిని ఆశీర్వదించాడు. హరిదాసుని వేషాలతో గాలి పతంగులతో ఆటపాటలతో సంక్రాంతి వేడుకలు జరిగినవి. అనంతరం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ సిస్టర్ బీనోమ పిల్లలకు సంక్రాతి శుభాకాంక్షలు తెలియపరిచింది.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి... ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజ్గిరి, జనవరి 10(నేటి శుభోదయ ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర ప్రజలు, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని తిరుమల వెంకటేశ్వర స్వామి కోరినట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతికి వెళ్లి వెంకటేశ్వర స్వామి ని తమ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా మల్కాజిగిరి నియోజక వర్గ ప్రజలందరికీ ఆ స్వామివారి కటాక్షం ఉండాలని అందరికీ సుఖ సంతోషాలు , సిరి సంపదలు ప్రసాదించాలని ఆ స్వామివారిని ప్రార్థించారు. అదేవిదంగా ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలు , సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యమంలో గౌరవ ఎమ్మెల్యే శమర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమత రెడ్డి, కుమార్తె శ్రేయ రెడ్డి, అల్లుడు ఆదిత్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల శాఖ అధ్యక్షురాలుగా తాళ్లూరి మౌనిక సురేష్ నియామకం



రాథోడ్ (నేటి శుభోదయ) బోనకల్, జనవరి 10 :- భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల శాఖ అధ్యక్షురాలుగా తాళ్లూరి మౌనిక సురేష్ ను ఆ పార్టీ నియమించింది. ఈ సందర్భంగా శ్రీమతి తాళ్లూరి మౌనిక సురేష్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల శాఖ అధ్యక్షురాలుగా నన్ను నియమించినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి మరియు ఖమ్మం జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అనటానికి ప్రత్యక్ష ఉదాహరణగా తన నియామకమే అని అన్నారు, దళిత మహిళనైన నన్ను జాతీయ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మండల అధ్యక్షురాలుగా నియమించటం చాలా గర్వకారణంగా ఉందని ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని అదే విధంగా బోనకల్ మండలంలో గ్రామ గ్రామాన ప్రతి పోలింగ్ బూత్ లో కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు

# బంగారు బాల్యం పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

## తాహసిల్దార్ రమణారావు



పామూరు **(నేటి శుభోదయ):** మండల స్థాయి విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చెయ్యాలని తహసిల్దార్ రమణారావు కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రతినెల రెండవ శుక్రవారం మండల స్థాయి అధికారులు బంగారు బాల్యం కమిటి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గోళ్ల పద్మజ ఎంపీడీవో, విద్యాశాఖ, పోలీస్ శాఖ, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ సమన్వయంతో బంగారు బాల్యం మండల కమిటీ కృషి చేయాలని తహసిల్దార్ రమణారావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని, ,బాల్య వివాహాలన పై అవగాహన కలిగించాలని,బాల కార్మిక వ్యవస్థ పై దృష్టి సారించి బాలలంతా బడికి వెళ్ళేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా వివాహ నమోదు చట్టం పై అవగాహన కలిగించి గ్రామంలో జరుగు వివాహలను నమోదు చేయాలని తీర్మానం చేశారు.కార్యక్రమంలో విద్యాశాఖ ప్రతినిధి రవి, ఎంపీడీవో కార్యాలయ ప్రతినిధి సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## నేరేడ్ మెట్ లో అంగరంగ వైభవంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు





నేరేడ్ మెట్, జనవరి 10(నేటి శుభోదయ ప్రతినిధి ): ప్రజా శ్రేయోభిలాషి, ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా అహర్నిశలు పరితపించే కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ప్రతి డివిజన్లో కార్యకర్తలు నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని వినాయకనగర్ చౌరస్తాలో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం, వివిధ సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, బి కే శ్రీనివాస్, యూసి బాయ్,పిట్టల శ్రీనివాస్,పంజా శ్రీనివాస్ యాదవ్, జీడి సంపత్ గౌడ్,ఫరీద్, బాలరాజు యాదవ్, ఆగయ్య,పిట్టల నాగరాజు, ధరణి కుమార్, కీర్తి గణేష్,అర్వరాజు, పివి సత్యనారాయణ,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తానన్న హామీని అమలు చేయాలి

### పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తిరుపతమ్మ, పద్మ ఎన్నిక

మహబూబాబాద్(నేటి శుభోదయ) : మహిళలకు నెలకు 2500 ఇస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని పిఓడబ్ల్యు జిల్లా విలీన సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులు పగిడిపాల తిరుపతమ్మ, ఊకే పద్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ బట్టు అంజయ్య భవన్లో జిల్లాలోని రెండు ప్రగతిశీల



మహిళా సంఘాల (పిఓడబ్ల్యు) విలీన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు సంఘాలను విలీనం చేస్తూ తీర్మానం చేసుకోవడం జరిగింది. సంఘం నూతన జిల్లా అధ్యక్షురాలుగా




పగిడిపాల తిరుపతమ్మ, నూతన ప్రధాన కార్యదర్శిగా ఊకే పద్మలను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ, పద్మలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు నెలకు 2500 ఇస్తామని చేసిన వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని, వెంటనే దానిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వారు ఆరోపించారు. మహిళల నెలవారి 25 వందల రూపాయలతో పాటు మిగతా హామీలన్నిటిని అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 20న జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ప్రగతిశీల మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి విలీన సభ ఈనెల 24న మంచిర్యాల పట్టణంలో జరుగబోతున్నదని ఆ విలీన సభను విజయవంతం చేయాలని తిరుపతమ్మ పద్మలు కోరారు. ఈకార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు బట్టుచిన్నమ్మ, గుజ్జ కృష్ణవేణి, బొల్లం సోమక్క, ఉపేంద్ర సహాయ కార్యదర్శులు ఎండి కవిత, వజ్ర సమ్మక్క, పొన్నం రమ పీఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన సర్వక్క, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నం లక్ష్మి తుడుం అనూరాధ జిల్లా కార్యవర్గ సభ్యులు సుజాత, శివ్వారపు శారద, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా... నిరుపేదలకు తోడుగా...




వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటి శుభోదయ)జనవరి10:-ఇటీవల మరణించిన అల్లాడి కల్యాణి, కుటుంబానికి జే.కె.సి.టి,ట్రస్ట్ చైర్మన్,ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,అండగా నిలిచారు.శుక్రవారం,వి.ఆర్.పురం,మండలం,అంబేద్కర్ కాలనీ కి చెందిన కుటుంబానికి,ఆర్థిక సహాయంగా జామల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు 3000/- రూపాయలు అర్థక సహాయం అందించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ,వీలినమండలాల్లో ఏ!నిరుపేద చనిపోయినా జమాల్ ఖాన్,ముందు ఉండి సహాయం చేయడం చలా గొప్ప విషయమని చెప్పారు.నాకు నా కుటుంబానికి చేసిన సహాయంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు,ఆచంట శ్రీనివాసరావు,ముత్యాల శంకర్.ముత్యాల జలబాబు. ప్రముఖ పురోహితులు మల్లాది శేఖర్ శాస్త్రి,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీల పేరుతో ఉనికి కాపాడుకోవడానికి బిఆర్ఎస్ ఆరాటం

### కేఎన్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా



**(నేటి శుభోదయ):** జనవరి-10 ఆమనగల్లు:కల్వకుర్తి నియోజకవర్గం నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎంపిలతో పాటు తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి ఐదేండ్లుగా ప్రజలను మభ్యపెట్టి అభివృద్ధిని పట్టించుకోకుండా సొంత ప్రయోజనాలతో కాలయాపన చేసిన వారు నేడు రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ర్యాలీల పేరుతో ప్రజల దృష్టి మళ్లించాలని చూసినా బిఆర్ఎస్ ను ప్రజలు విశ్వసించే స్థితిలో లేరు.కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శాసనమండలి సభ్యులుగా ఉన్న సమయంలో చేసిన ప్రస్తుతం ఎమ్మెల్యే గా ఆయన చేస్తున్న అభివృద్ధి,తెస్తున్న కోట్ల రూపాయల నిధులతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తుంటే జీర్ణించుకోని బిఆర్ఎస్.మీ పార్టీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి నామమాత్రమని గుర్తుంచుకోవాలని తెలియజేస్తున్నాను. అంతెందుకు కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, ఆమనగల్లు,మాడ్గుల మండలాలకు సాగునీటిని అందించే కెఎల్ఐ ఉప కాలువ అసంపూర్తి పనులు పూర్తి చేయించలేక,అదిగో ఇదిగో అంటూ ఐదేండ్లు కాలయాపన చేసిన గత ఎమ్మెల్యే పనితీరును ఈ ప్రాంత రైతులంతా ఎన్నటికి మరువరన్న వాస్తవాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలి.అదేవిధంగా ఆమనగల్లు మున్సిపాలిటి అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయకపోగా సురసముద్రం చెరువును సుందరీకరణ చేయించలేక చేతులెత్తేసిన విషయం వాస్తవం కాదా బిఆర్ఎస్ నాయకులే గమనించాలి.ప్రభుత్వాసుపత్రి బిల్డింగ్ శిధిలావస్థకు చేరి ఆసుపత్రి వైద్య సిబ్బందితో పాటు నాలుగు మండలాల పేదలు ఇబ్బంది పడుతుంటే అప్పుడు,ఇప్పుడని కబుర్లు చెప్పి ఐదేండ్ల పదవీకాలం ముగిసే సమయంలో శిలాఫలకంతో సరిపెట్టారు.అంతే కాకుండా మీ రాజకీయ స్వప్రయోజనాల కొరకు పేదలను పట్టించుకోకపోవడంతో అసెంబ్లి,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని మూడో స్థానంలో ఉంచింది నిజం కాదా.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ ప్రాంతానికే చెందిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్నారు.ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టడం మానుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాము.

## ఘనంగా విశ్వ హిందీ భాషా దినోత్సవం వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ , జనవరి 10, (నేటి శుభోదయ): పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ లో శుక్రవారం విశ్వ హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకి కళాశాల హిందీ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ టి. అరుణ కుమారి, హిందీ అధ్యాపకులు షెహనాజ్ ఖాన్ అధ్యక్షత వహించగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి .పద్మ మాట్లాడుతూ.. హిందీ భాష గొప్పతనం జాతీయ భాషగా గుర్తింపు ప్రపంచ వ్యాప్తంగా హిందీ భాషాభివృద్ధిని గురించి వర్ణించారు. ఈ సందర్భంగా హిందీ విభాగం అధ్యక్షరాలు డాక్టర్ టి. అరుణకుమారి హిందీ భాష ప్రాముఖ్యత హిందీ భాష నేర్చుకోవడం వల్ల కలిగే ఉద్యోగ అవకాశాలను సవివరంగా తెలియజేశారు. అనంతరం పలువురు విద్యార్థులు హిందీ ఆవశ్యకత మరియు విశ్వభాషగా హిందీ రూపాంతరం చెందిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హిందీ విద్యార్థులు అనూష మరియు పార్వతి హిందీ దేశభక్తి గీతానికి నృత్యం చెయ్యగా ఈ సదస్సులో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సులో డి.రమేష్, డాక్టర్ కొండలరావు, డాక్టర్ స్వరూప రాణి, పారెల్లి శ్రీనివాస్, రాంబాబు, డాక్టర్ శ్రీదేవి, దీపిక, విమల, లీల సౌమ్య, కావ్య, పర్వీన్, రమేష్ , శ్రీనివాస్, పవన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముందస్తుగా ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

కేశంపేట(నేటి శుభోదయ): మండలంలోని ఆదర్శ విద్యాలయంలో ముందస్తుగా సంక్రాంతి పండుగను




కన్నులపండగగా విద్యార్థులచే నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులచే పాఠశాల ఆవరణలో బాలికలకు ముగ్గుల పోటీలు, బాలురకు గాలిపటాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ .. సాంప్రదాయబద్ధమైన ఏ అంశమైనా రాబోయే తరాలకు ఉన్నతమైన ఆరోగ్యాన్ని, మంచి ఆలోచన శక్తిని అందించే ఉద్దేశంతో ఉంటాయని తెలిపారు. ఆవరణలో ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సంక్రాంతి ప్రతిబింబించే రంగవల్లులు భోగి పళ్ళు కోలాటం హరిదాసులు వేషధారణలు ఆకట్టుకున్నాయి. మన పండుగల్లో సంక్రాంతి పండుగ మన సంస్కృతిని ప్రతిబింబించే పండుగని, ఈ పండుగకు పల్లెల్లో దాన్యరాశులతో వర్ధిల్లుతాయని తెలిపారు. అనంతరం రంగవల్లుల, గాలిపటాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఉపాధ్యాయులు వెంకటేష్, భాగ్యరాజు,కృష్ణ, శ్రీశైలం,శ్రీధర్, నర్మదా, అన్నపూర్ణ ,స్వాతి ,స్పందన, శాలిని ,సాయిరూప ,మానెమ్మ, మౌనిక, నస్రీన్ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష మెటీరియల్ పంపిణీ

### గూడూరు సిఐ బాబురావు




మహబూబాబాద్/గూడూరు(నేటి శుభోదయ) : జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు గూడూరు సిఐ బాబురావు శుక్రవారం కొత్తగూడ మండలంలోని ఓటాయి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, గంగారాం మండలంలోని తిరుమలగండి గ్రామ పాఠశాలలను సందర్శించి, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన విద్యా విధానాలను సాంకేతికతను అందిపుచ్చుకోలేక, పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా పోటీ పడలేకపోతున్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ, సకల సౌకర్యాలు కల్పిస్తూ, పూర్తి ఉచితంగా హాస్టల్ సౌకర్యంతో విద్యనందించే తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించినట్లయితే ఏజెన్సీ విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని, మంచి విద్యతో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో మంచిగా స్థిరపడేందుకు దోహదం చేస్తుందన్న ఉద్దేశంతో, గురుకుల విద్యాలయాల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష, జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్ తో పాటు మోడల్ టెస్ట్ పేపర్ల కు సంబంధించిన బుక్స్ ను విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది. విద్యార్థులకు పాఠాలు బోధించి, ఆత్మీయ పలకరింపుతో పిల్లల్ని ఉత్సాహపరిచిన సీఐ పుస్తకాల పంపిణీ అనంతరం సిఐ బాబురావు విద్యార్థులకు కాసేపు పాఠాలు బోధించి వారిని కొన్ని జనరల్ నాలెడ్జ్ సంబంధించిన ప్రశ్నలు అడిగి, పిల్లలతో మమేకమై ఉత్సాహపరచడం జరిగింది. ఇచ్చిన మెటీరియల్ బాగా చదువుకొని ప్రవేశ పరీక్ష లో మంచి మార్కులు సాధించి గురుకుల విద్యాలయలలో సీటు సంపాదించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. మీరంతా నిరుపేద కుటుంబ నేపథ్యం కలవారని, మంచిగా చదువుకోవడం వల్ల మాత్రమే మీ యొక్క జీవితాలు ఉన్నతంగా ఉంటాయని, మంచిగా చదివే విద్యార్థులకు మా ప్రోత్సాహం తప్పకుండా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, కొత్తగూడ ఎస్సై కుశ కుమార్, గంగారం ఎస్సై రవికుమార్, ప్రొబెషనరీ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోటి తలంబ్రాల కార్యక్రమం ప్రారంభం



దమ్మపేట ప్రతి నిది దొడ్డా వినోద్ **(నేటి శుభోదయ):** స్థానిక మండల కేంద్రానికి చెందిన రామ భక్తులు ప్రతి సంవత్సరం భద్రాచల సీతారాముల కల్యాణానికి ప్రత్యేకంగా దమ్మపేట నుండి గోటి తలంబ్రాలను గత తొమ్మిది సంవత్సరాలుగా ముక్కోటి ఏకాదశి నాడు ప్రారంభించి హోలీ పండుగ రోజున భద్రాద్రి దేవాలయంలో తలంబ్రాలను అప్పగించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మురాహరి గంగ నివాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీరామ నామం జపిస్తూ గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి విజయకుమారి, రాచురి మహా లక్ష్మి,ఖండవల్లి అశ్విని, లక్ష్మీ పసుమర్తి వేదకుమారి, కక్కిరాల రాజేశ్వరి, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి విజేతలకు అదనపు కలెక్టర్ అభినందనలు



మహబూబాబాద్(నేటి శుభోదయ) : జనవరి 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల, పోలేపల్లి సెజ్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయిన ఏకశిలా హై స్కూల్, మహబూబాబాద్ విద్యార్థి శ్రీకరన్ రెడ్డి జూనియర్స్ విభాగంలో, ఉపాధ్యాయ విభాగం లో డా. వి. గురునాధరావు లను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అభినందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో రాణించాలని, పేటెంట్స్ కూడా సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి లో కూడా మన జిల్లా కీర్తి పతకాన్ని ఎగురవేయాలని అన్నారు. ఈ సందర్భంగా సైన్స్ అధికారి అప్పారావు మాట్లాడుతూ జనవరి 21 నుండి 25 వరకు పుదుచ్చేరి లో జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

## ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం , జనవరి 10, (నేటి శుభోదయ), రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షా కాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యత యూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

## నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్/తొర్రూర్(నేటి శుభోదయ) : నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జిల్లాలోని పెద్ద వంగర, తొర్రూరు మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు) ప్రభుత్వ బాలికల ఉన్నత సాంఘిక సంక్షేమ శాఖ (బాలికలు ) వసతి గృహం, కాలేజ్ , మహాత్మ జ్యోతిరావు పూలే టిబిసి డబ్ల్యూ ఆర్, స్కూల్ (బాయ్స్) లలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాలు , కాలేజిలు పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను, స్టడీ రూమ్, స్టాక్ రిజిస్టర్, విద్యార్థులు, ఉపాధ్యాయుల, హాజరు పట్టికలను సందర్శించి తనిఖీ చేశారు, ప్రభుత్వ మెనూ ప్రకారం ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ లను రుచికరంగా ఏర్పాటు చేయాలని సూచించారు, వంటలు సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని తెలిపారు, జిల్లాలోని ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు, విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరిచే విధంగా విద్యా బోధనలు అందించాలని సూచించారు, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన వంటకం అందించడం జరుగుతుందని, పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని, వసతి గృహాలు పాఠశాలల పరిసరాల్లో సానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలని, పాఠశాలు,వసతి గృహాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపల్స్ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని, నిత్యం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థులను గమనిస్తూ ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

## కారుణ్య నియామక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

### టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్




మహబూబాబాద్/కురవి(నేటి శుభోదయ) : క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదించిన కారుణ్య నియామక ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కురవి మండల కార్యకర్తల సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోదుగుల గూడెం నందు మండల శాఖ అధ్యక్షులు గుండ్ల. విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి. రమేష్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదించిన కారుణ్య నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి 588 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. పదవీ విరమణ సందర్భంగా ఎన్నో ఆశలతో పదవీ విరమణ పొందిన ఉద్యోగ ,ఉపాధ్యాయులు పదవీ విరమణ ద్వారా వచ్చే సొమ్ముతో కుమార్తె వివాహం చేయాలని, లేదా గృహ నిర్మాణం కోసం చేసిన అప్పులు చెల్లించాలని కలలుగన్న వారికి నిరాశే మిగిలిందని అట్టి డబ్బులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసు పెంపు అశాస్త్రీయమని ఆ విషయమై ప్రభుత్వం పునరాలోచన చేసి నిరుద్యోగ యువకులకు న్యాయం చేయాలన్నారు. ఇటీవల కులగణన చేపట్టిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వారి బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్ ,జి .వెంకన్న, తోట. శ్రీరాములు, కేఎస్ఎస్. లత వి .ఇందిర, భాగ్యలక్ష్మి, విష్ణు, దార్ల .సునీల్, పి. సరిత, టి .కావ్య, లక్ష్మా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున భ్రమరాంబ స్వామి బ్రహ్మోత్సవాలు

### నేటి నుండి నాలుగు రోజులపాటు ఉత్సవాలు



మొయినాబాద్ జనవరి 10 **(నేటి శుభోదయ):** చిలుకూరు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి 11 నుంచి ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్, గున్నాల గోపాల్ రెడ్డి పంతులు సురేష్ మహారాజ్ తెలిపారు, మండల పరిధిలో చిలుకూరు వెన్నెల్లో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం సంక్రాంతి ముందు నివేస్తామని వారు పేర్కొన్నారు ఉత్సవాలకు గాను ఆలయ రంగులు వేసి ముస్తాం స్వామి వారి దర్శనం వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చేశారు

**రోజువారి కార్యక్రమాలు ఇలా...**

11వ తేదీన శనివారం రాత్రి గంగ స్నానంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు 12వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు ద్వాజారోహణం, అభిషేకం,10 గంటలకు ఎల్లమ్మ లగ్గము మధ్యాహ్నం 1 గంటలకు ఎల్లమ్మ బోనాలు, 1, 30 గంటలకు భ్రమరంభ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం సాయంత్రం 4:లకు బోనాల ఊరేగింపు 5,గంటలకు శివసత్తులు అగ్నిగుండాలు తొక్కుట 5.30 గంటలకు ఉగ్గువారు ఉక్కు గులుసు తెలుపుట రాత్రి 8 గంటలకు ఒగ్గు కథ కార్యక్రమం ఉంటాయి 13 తేదీన సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సదరు పటం తోక్కుట, సాయంత్రం 5 గంటలకు చిలుకూరు గ్రామంలో స్వామివారి ఊరేగింపు 14వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు నల్ల పోచం బోనాలు ఊరేగింపు నిర్వహిస్తారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు

## హైదరాబాద్ కు స్పెషల్ ఎక్స్ప్రెస్ బస్సులు



మహబూబాబాద్(నేటి శుభోదయ) : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఈనెల 10 నుండి 21 వరకు మహబూబాబాద్ డిపో నుండి రోజు 5 స్పెషల్ ఎక్స్ప్రెస్ బస్సులను మహబూబాబాద్ నుండి హైదరాబాదుకు నడపబడుచున్నవని డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 05 గంటల నుండి సర్వీస్ బస్సులతో పాటుగా ఈ స్పెషల్ బస్సులను ఆపరేట్ చేస్తారని తెలియజేసినారు .ఇట్టి అవకాశాన్ని ప్రజలు ప్రయాణికులు ఉపయోగించుకొని సంక్రాంతి పండుగను ఘనంగా సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సుఖవంతం సురక్షితం కావున ఆర్టీసీ బస్సులను ఆదరించాలని ఆయన పేర్కొన్నారు.

## నవాబ్ పేట్ మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో

### పలు అభివృద్ధి కార్యక్రమాలలో చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య"





చేవెళ్ళ నియోజకవర్గం**(నేటి శుభోదయ):** నవాబుపేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు శంకుస్థాపన మరియు 20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య" ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆసరాగా నిలుస్తున్న చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్

### చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య"





చేవెళ్ల నియోజకవర్గం**(నేటి శుభోదయ):** ఈరోజు చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య" నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఎం పి డి ఓ కార్యాలయంలో నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ/-.3,91,000/- (రూపాయలు మూడులక్షల తొంబైఒక్కవెయ్యి) విలువ గల 14 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య హాస్పిటల్ ను ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య"





చేవెళ్ల నియోజకవర్గం**(నేటి శుభోదయ):** షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆరోగ్య హాస్పిటల్ " ను ప్రారంభించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య". ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్లో ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు




తిరువూరు, జనవరి 10 (నేటి శుభోదయ):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం. తిరువూరు పట్టణ పరిధిలోని బోసు బొమ్మ సెంటర్ లో గల భాష్యం స్కూల్లో సంక్రాంతి పండగ ఉత్సవాలు సందర్భంగా భోగి మంటలు వెలిగించి విద్యార్థులకు ముగ్గులు పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు భోగి పళ్ళు కార్యక్రమం నిర్వహించారు అనంతరం ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా డాక్టర్ కొడాలి సుజాత (సీనియర్ గైనకాలజిస్ట్) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఎంపిక చేసినారు అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు...ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరసింహారావు, ప్రిన్సిపల్ కోటయ్య మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది..

## శ్రీనివాస గోవింద.. వెంకటరమణ గోవింద..నామస్మరణతో మారుమోగిన

# కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం

ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి..

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

వైకుంఠ ఏకాదశి కావడంతో

కిటకిటలాడిన జనం

నలుమూలల ప్రాంతాల నుంచి

వేలాధి మంది భక్తులు

ఉత్తర ద్వారా దర్శనాలు





మొయినాబాద్ జనవరి 10 (నేటి శుభోదయ): శ్రీనివాస గోవిందా.. వెంకటరమణ గోవిందా... అంటూ నామస్మరణతో కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం భక్తులతో మారుమోగింది. మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ సమీపంలో శుక్రవారం నాడు హైదరాబాద్- బీజాపూర్ రహదారి పక్కన ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాలు ఈ సందర్భంగా విచ్చేసిన వేలాధి మంది భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. దీంతో కనకమామిడి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు అధికంగా రావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలో నిలిచి ఉన్నారు, దీంతో వేధపండితులు, ఆలయ పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజలు వెంకటేశ్వర స్వామి నామస్మరణతో మారుమోగాయి. శ్రీనివాస గోవింద శ్రీ వెంకటేష్ గోవింద నామస్మరణతో భక్తులు పరవశమైయ్యారు. కార్యక్రమంలో టిపిసిసి షాబాద్ దర్శన్ కనకమామిడి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొండ లక్ష్మారెడ్డి చైర్మన్,సురంగల్, మొయినాబాద్ పిఏసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, పూలపల్లి కృష్ణారెడ్డి,కనక మామిడి మాజీ పట్లోళ్ల జనార్దన్ రెడ్డి,మర్రి రవీందర్ రెడ్డి,పెద్ద మంగళవారం మాజీ సర్పంచ్ చేగురి రామకృష్ణ గౌడ్, గడ్డం వెంకట్ రెడ్డి,శ్రీరాంనగర్ మాజీ ఎంపీటీసీ రాం రెడ్డి,బాకారం మాజీ ఉప సర్పంచ్ ఎంగే శ్రీనివాస్ యాదవ్, ఈగ రవీందర్ రెడ్డి, నారాయణపురం మహేందర్ ముదిరాజ్ సర్దార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్,పాటి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ బాబు,బేగరి రాజు,మాధపురం విజవ్ రాజ్,యాలాల గౌతం రెడ్డి, కొత్తపల్లి విక్రమ్ రెడ్డి,గుర్రాల భాస్కర్,

## స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్న బాధితునికి ఫోన్ అందచేత




ముత్తారం మండల ప్రతినిది**(నేటి శుభోదయ):** ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన భూషణవేణ దేవేందర్ తన స్మార్ట్ ఫోన్ ను పోగొట్టుకున్నానని ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బాధితుని ఫిర్యాదు మేరకు ( సి.ఈ.ఐ.ఆర్) సెంట్రల్ ఎంక్వయిరీమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి శుక్రవారం ముత్తారం సబ్ ఇన్స్పెక్టర్ గోపతి నరేష్ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... గతంలో ఫోన్ పోయిన చోరీకి గురైన ఇక అది చేతికి తిరిగి వస్తుందన్న నమ్మకం ఉండేది కాకుండేదని, కానీ ఇప్పుడు పోలీసులు సి. ఈ. ఐ. ఆర్ టెక్నాలజీ సహాయంతో చోరీకి గురైన ఫోన్ ఎక్కడ ఉందో ఒకటి రెండు రోజుల్లోనే ట్రాక్ చేస్తున్నారన్నారు. అలాగే స్మార్ట్ ఫోన్లు మానవ జీవితంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయని, మనిషి మనుగడకు సంబంధించిన వ్యక్తిగత పూర్తి డిటేల్స్ డేటాను భద్రపరచుకోవడానికి స్మార్ట్ ఫోన్ మీదనే ఆధారపడుతున్నాం కాబట్టి ఫోన్లు ఎక్కడ వదిలేయకుండా అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. స్మార్ట్ ఫోన్లు చోరీకి గురైన, పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా పలు దేవాలయాల్లో

# పూజల్లో పాల్గొన్న, కొత్త్వాల దంపతులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ , జనవరి 10, (నేటి శుభోదయ), వైకుంఠ ఏకాదశి ( ముక్కోటి ) సందర్భంగా శుక్రవారం పాల్వంచలో పలు దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్



డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్త్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని లిపాత పాల్వంచ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, బొల్లేరు గూడెంలోని రామాలయంలో, పాల్వంచ మండలం పరిధిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో, జరిగిన ఉత్తర ద్వారా దర్శనం కార్యక్రమాల్లో కొత్త్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పూజారి కాందల సింహాద్రి ఆనంద కుమారాచార్యులు, మాజీ కౌన్సిలర్ కొత్త్వాల సత్యనారాయణ, ముత్యాల రమణమూర్తి, కిలారి సుజాత, పాశం నాసరయ్య, గాంధీ, చంద్రశేఖర్, బ్యాంకు చారి, సముద్రాల వెంకటేశ్వర్లు, కేశబోయిన కోటేశ్వరరావు, అంజయ్య, బాడిశ శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా

# కర్నాటి విక్రమ్ రెడ్డి నియామకం



**(నేటి శుభోదయ):** జనవరి-10 : ఆమనగల్లు:స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నాయి.త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది.ఇప్పటికే సర్పంచులు, మండల,జిల్లా పరిషత్తుల పదవీ కాలం పూర్తయింది.మరో నెల రోజుల్లో మున్సిపాలిటీ, సహకార సంఘాల ఎన్నికలు రానున్నాయి. రాజకీయ పార్టీల అధిష్టానం తీసుకుంటున్నా నిర్ణయాలకు పార్టీలోని సంస్థాగత కార్యవర్గాలు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలకము కానున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి అధిష్టానం పార్టీ బాధ్యతలతో యువతను ప్రోత్సహించాలని సూచించిన నేపథ్యంలో కష్టపడే తత్వం,మృధుస్వభావి అయినా 2వ వార్డ్ కౌన్సిలర్ కర్నాటి విక్రమ్ రెడ్డి ను నూతన మున్సిపల్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది.విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాకు అప్పచెప్పిన బాధ్యత ను నియమ,నిబద్ధత తో కట్టుబడి ఉంటానని చేప్పాడు.తనకు మున్సిపాలిటీ అధ్యక్షుడి గా సహకరించిన మాజీ బీసీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కి మరియు రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్ మరియు జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీకి మరింత కష్టపడి వన్నె తెస్తానని తెలిపారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన

### న్యాయమూర్తి జి. భానుమతి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , జనవరి 10, (నేటి శుభోదయ), జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి, శుక్రవారం పాల్వంచలోని మూడు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహము, ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహం, షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుద్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. షెడ్యూల్ కులాల బాలురు వసతి గృహం, పాల్వంచ లో ఆహారపు మెనూను సరిగా పాటించని సిబ్బంది పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయ మూర్తి తో పాటు సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీ లో పాల్గొన్నారు.

## మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా...



మంథని,రవీందర్, జనవరి -10 (నేటిశుభోదయ): మంథని ఎమ్మెల్యే కార్యాలయం ముందు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ....ఆశ వర్కర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో పిక్స్ డ్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి ప్రమాద బీమా 50 లక్షలు ఇవ్వాలని మట్టి ఖర్చుల కింద 50 వేల రూపాయలు ఇచ్చి పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే సమ్మె సందర్భంగా కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు చేసి ఇంకా ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని ఆశాల వర్క్ ర్ ల న్యాయపరమైన డిమాండ్లను వచ్చే బడ్జెట్ సమావేశాల్లో చర్చించి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అమృత,విజయ,స్వప్న,సునీత కళ్యాణి,మల్లీశ్వరి,రమ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని

### విష్ణు ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి



సాధనాల వీరేంద్ర**(నేటి శుభోదయ):** కూకట్పల్లి జనవరి 10, 2025.: ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని విష్ణు ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు ఏకాదశి సందర్భంగా స్వామి గారికి తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు కూకట్పల్లి , భరత్ నగర్, బేగంపేట, మోతి నగర్ ల లోని రంగనాథ స్వామి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులందరూ చల్లగా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలలో

### పాల్గొన్న జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్





సాధనాల వీరేంద్ర**(నేటి శుభోదయ):** కూకట్పల్లి జనవరి 10, 2025: ఈరోజు శ్రీ హరి హర దేవస్థాన చైర్మన్ నాగిరెడ్డి ఆహ్వానం మేరకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొన్న కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ . ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , రామరాజు , ఆకుల రాము బిజెపి నాయకుడు మరియు కమిటీ సభ్యులు మూర్తి, వర్రె నాగరాజు, అశోక్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తర ద్వారం నుండి వేలాది భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి

**అద్దాల మండపంలో స్వామివారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది**



సికింద్రాబాద్ జిల్లా **(నేటి శుభోదయ):** సికింద్రాబాద్ జనరల్ బజార్లోని 110 సంవత్సరాల చరిత్ర కలిగిన పూర్తిగా వానమామలై సంప్రదాయం ప్రకారం నిత్య పూజలు, కైంకర్యాలు నిర్వహించే శ్రీ లక్ష్మి నారాయణ ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.. వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు ఉదయం నుండి ఆలయానికి పోటెత్తారు. స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు.. ఈ సందర్భంగా ఉదయమే ఉత్సవ విగ్రహాలను పల్లకిలో అద్దాల మండపంలోకి తీసుకువచ్చి, స్వామివారి సుందరంగా చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.. ఓం నమో నారాయణాయ...హరి ఓం నారాయణ అంటూ ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుని విరాజిల్లింది.. ఈ సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్తలు గుమిడెల్లి శ్రీనివాస్ , గుమిడెల్లి రవీందర్, గుమిడెల్లి కార్తీక్, ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మాలు లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్యూ లైన్లు, మంచినీటి వసతిని ఏర్పాటు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర మండల డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చంద్రబాబు పై తప్పుడు ప్రచారం!

## చంద్రబాబును విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి **(నేటి శుభోదయ):** తిరుపతి లో తొక్కిసలాట ఘటన జరిగిన నేపథ్యలో ఆస్పత్రిలో బాధితులకు డబ్బు కవర్లో పెట్టి ఇచ్చి చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రచారం చేయమని జగన్ వైసిపి నాయకులు చెప్పటాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతిలో పర్యటించిన జగన్ చంద్రబాబును కూటమి ప్రభుత్వాని విమర్శించేందుకే తిరుపతికి వచ్చారని బాధితులపై ఆయనకు ఎలాంటి ప్రేమ లేదని ఆయన విమర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు వైసిపి నాయకులు కొందరు ముందుగా ఆసుపత్రి లో ఉన్న కొంతమందికి డబ్బు ఇచ్చిన వారితో తప్పుడు ఆరోపణలు చేయించాలని చూసిన మాట వాస్తవమని ఆయన తెలిపారు. చంద్రబాబు పై జగన్ విమర్శలు, విష ప్రచారం చేయడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. తిరుపతిలో తొక్కిసలాట వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు చలించిపోయారని తిరుపతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే స్వయంగా వెళ్లి బాధితులను పరామర్శించారని ఆయన తెలిపారు. తిరుపతి తొక్కిస్తాలాట ఘటన పై చంద్రబాబు సీరియస్ గా ఉన్నారని విచారణలో నిజానిజాలు బయటకు వస్తాయని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నట్టు ప్రకటించడం హర్షణీయమని పాతర్ల రమేష్ తెలిపారు. తిరుపతి ఘటనపై జగన్ వైసీపీ నేతలు కొందరు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. చంద్రబాబును అనవసరంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని వైసిపి తప్పుడు ఆరోపణలు, శవ రాజకీయాలు చేయడం సరికాదని ఆయన మండిపడ్డాడు.

# రాజముద్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




**(నేటి శుభోదయ):** జనవరి 10 శేరిలింగంపల్లి ప్రతి నిధి: రాజముద్ర క్యాలెండర్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేతుల మీదుగా కొత్త సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ రాజముద్ర తెలుగు దినపత్రికలో వార్తలు వాస్తవికంగా ఉంటాయని నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులు ఈ పత్రికలో పని చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల సమస్యల పట్ల అవగాహనతో రాస్తున్నారని తెలిపారు. రాజముద్ర తెలుగు దినపత్రిక ఎడిటర్ నాగిరెడ్డి కి శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రభాకర్ రెడ్డి, అశోక్ గౌడ్, పరమేష్ సాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలి.....

**సంక్రాంతి దొంగతనాల నివారణకు మైకుల ద్వారా ప్రచారం చేస్తున్న నేరేడ్మెట్ పోలీసులు....**




నేరేడ్ మెట్, జనవరి 10(నేటి శుభోదయ ప్రతినిధి ): సంక్రాంతి పండుగకు దొంగతనాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నేరేడ్మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సంక్రాంతి పండుగకు ప్రజలు తమ స్వస్థలాలకు వెళుతున్న నేపథ్యంలో వారిని అప్రమత్తం చేయడానికి నేరేడ్మెట్ పోలీసులు ఆటోల ద్వారా విస్తృత ప్రచారాన్ని ప్రారంభించారు. దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మైక్ ద్వారా కాలనీలో తిరుగుతూ ప్రచారం ప్రారంభించారు. పండగకు ఊరెళ్లే వారు తమ విలువైన వస్తువుల్ని ఇళ్లలో భద్రపరచవద్దని, తమ ఇంటిపై ఒక కన్నేసి ఉంచేలా పక్కింటికి వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. దీనికి తోడు మరిన్ని జాగ్రత్తలు వివరిస్తూ ఆటో అన్ని వీధుల్లో ప్రజల్ని అప్రమత్తం చేస్తుందని సీఐ సందీప్ కుమార్ తెలిపారు.

# అశేష జనవాహిని మధ్య మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి జన్మదినోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేసి, జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం ను నిర్వహించిన నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు....**



నేరేడ్ మెట్, జనవరి 10(నేటి శుభోదయ ప్రతినిధి ): మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినోత్సవం సందర్భంగా నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య కేక్ కట్ చేసి, జిహెచ్ఎంసి కార్మికులకు, పేదలకు దుప్పట్లను పంపిణీ చేసి, పెద్ద ఎత్తున అన్నదాన



కార్యక్రమంను నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి అంటే ప్రజా సేవకు మారుపేరని, మైనంపల్లి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి ఎంతోమంది పేదలకు సహాయ సహకరాలు అందించడమే కాకుండా ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన వారికి పెద్దదిక్కుగా ఉండే మైనంపల్లి జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానుల నడుమ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, యాప్రాల్ చంద్రశేఖర్, చాకో, ఇందిరా ప్రియదర్శిని, గోకుల్ చిత్ర, కుట్టి శ్రీను, రాఘవన్, చెన్నారెడ్డి, బాబు, యాది, మహేష్, ఆంద్రూస్, విజయలక్ష్మి, ప్రభ, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జీరా బాలాజీ మందిర్లో ఘనంగా జరిగిన వైకుంఠ ఏకాదశి వేడుకలు



సికింద్రాబాద్ జిల్లా **(నేటి శుభోదయ):** ప్రతినిధి సాయిబీ సికింద్రాబాద్ జీరా కాలనీలో ఉండే శ్రీ బాలాజీ మందిరంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈరోజు ఉదయం 5 గంటల నుండి ఉత్తర ద్వారం లో వచ్చిన భక్తులకు శ్రీ భూదేవి శ్రీదేవి సమేత లక్ష్మీ శ్రీవెంకటేశ్వర స్వామి వారు దర్శనమిచ్చారు. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ఈరోజు వేలాది భక్తులు భగవంతుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందారు ఈ దేవాలయాలను జీరాకాలని వాసులు అందరు కలిసి అన్ని పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు

# హెల్మెట్ లేకుంటే ద్విచక్ర వాహనదారులకు ప్రవేశం లేదు ఎస్.ఐ



తిరువూరు, జనవరి 10(నేటిశుభోదయ ):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం.తిరువూరు పట్టణం లో గాలా బోస్ బొమ్మ సెంటర్ లో సీ.పీ ఆదేశాముల మేరకు ఈ రోజు మైలవరం ఏసీపీ వై.ప్రసాదరావు హెల్మెట్ డ్రైవ్ నిర్వహించి అందరూ విధిగా హెల్మెట్స్ ధరించాలని లేని వారికి చలానాలు విధంచడం,బైక్స్ సీజ్ చేయడం,జరుగుతుందని తెలియా జేసారు హెల్మెట్ లేకుండా టౌన్ లో ద్విచక్ర వాహనదారులకు ప్రవేశం లేదని, అజ్రాగర్త వల్ల ప్రాణాలు పోతే నష్టం వాటిల్లుతుందని తెలయాజేసారు ఎస్.ఐ. సత్యనారాయణ.

# ఇసుకకు ఇక నో పర్మిషన్

## చిన్నగూడూర్ తహాసిల్దార్ మహబూబ్ఆలీ

## "నేటి శుభోదయ" కథనానికి స్పందన



మహబూబాబాద్/చిన్నిగూడూరు(నేటి శుభోదయ) : ఆకేరు పరివాహక ప్రాంత పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం వుంది అంటూ స్థానిక "ఎమ్మెల్యే ఆదేశాలు హుళక్కేనా" చిన్నగూడూరు ఉగ్గంపల్లి మధ్య ఉన్న ఆకేరు


నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

**ఎమ్మెల్యే ఆదేశాలు హుళక్కేనా..!**

**చిన్నగూడూరు ఉగ్గంపల్లి మధ్య ఉన్న ఆకేరు వాగు నుండి ఇసుక తవ్వకాలు నిబంధనలు పాటించని ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్**

www.netishubhodaya.com
10 Jan 2025 - Page 4

వాగు నుండి ఇసుక తవ్వకాలు, నిబంధనలు పాటించని ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ "నేటి శుభోదయ" పత్రికలో వచ్చిన కథనానికి ఆర్డివో గణేష్ ఆదేశాల మేరకు శుక్రవారం చిన్నగూడూర్ తహాసిల్దార్ మహబూబ్ ఆలీ ఇసుక కూపన్ లను నిలిపిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర వర్క్ లకు కూపన్ లు వున్నప్పటికి రైతుల ఇబ్బందుల దృష్ట్యా ఇసుక కూపన్ లను నిలిపివేయడం జరిగిందని, ఎవరైనా అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్థానిక తహసీల్దార్ హెచ్చరించారు.

# లైంగిక వేధింపులపై శిక్షలను పెంచేలా రెండు బిల్లులు



చెన్నై : చిన్నారులు, మహిళలపై లైంగిక వేధింపులపై శిక్షలను మరింత కఠినతరం చేసేలా తమిళనాడు ప్రభుత్వం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ శుక్రవారం అసెంబ్లీలో ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ నేరాలను కూడా ఇందులో చేర్చింది. భారతీయ న్యాయ సంహిత 2023 కింద మహిళలు, పిల్లలపై వేధింపులకు శిక్షలను పెంచాలని, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత,2023 ప్రకారం.. బెయిల్‌కు సంబంధించిన కొన్ని నిబంధనలను మరింత కఠినతరం చేసేలా సవరించాలని ప్రభుత్వం పేర్కొంది. నిబంధనలను మరింత కఠినతరం చేయడంతో ఇటువంటి నేరాలను, చర్యలను కచ్చితంగా అడ్డుకోవచ్చని బిల్లు తెలిపింది. భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023 ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్, ఎలక్ట్రానిక్ పరికరాలతో మహిళలపై వేధింపులను ఎదుర్కోవడానికి తమిళనాడు మహిళలపై వేధింపుల నిషేధ చట్టం, 1998ని సవరించాలని పేర్కొంది.

# రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాలి




గుంటూరు : నేడు గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షో ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల అన్ని రంగాలను పతనావస్థకు తీసుకొచ్చారనీ ఆయన వైసిపి పై ఆరోపించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని వైసిపి నేతలను ఆయన విమర్శించారు. సభలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వంలో నిర్మాణ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోడీ విశాఖకు వచ్చి రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. 1995లో హైదరాబాద్?లో ఏమీ లేని స్థితిలో అభివృద్ధి చేశాం. ఇప్పుడు ఏపీలో నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైసీపీ పాలనలో అన్నింటికంటే నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతింది. మేం అధికారంలోకి రాగానే నిర్మాణ రంగానికి ప్రాధాన్యమిచ్చాం. ఎన్నడూ చూడనివిధంగా భూ సమస్యల దరఖాస్తులు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూసమస్యలకు ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చాక రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేది మా లక్ష్యం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# అలహాబాద్ హైకోర్టు తీర్పుని సమర్థించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : మధుర శ్రీకృష్ణ జన్మభూమి-షాహి ఈద్గా మసీదు వివాదంలో అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు శుక్రవారం సమర్థించింది. సవాలు చేస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను తర్వాత లేవనెత్తవచ్చని సుప్రీంకోర్టు శుక్రవారం పేర్కొంది. ఈ వివాదానికి సంబంధించి హిందూ ఫిర్యాదుదారు దాఖలు చేసిన 15 పిటిషన్‌లను న్యాయ ప్రయోజనాల దృష్ట్యా ఏకీకృతం చేయాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ మసీదు కమటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం .. హైకోర్టు తీర్పుని సమర్థించింది. ఇది వ్యాజ్యంలోని ఇరు పక్షాలకు అనుకూలంగా ఉందని పేర్కొంది. విచారణను వాయిదా వేస్తున్నామని, ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యే వారంలో రిలిస్ట్ (పిటిషన్) చేస్తామని పేర్కొంది. శుక్రవారం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రార్థనా స్థలాలపై 1991 నాటి చట్టానికి సంబంధించిన సమస్యగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఈ సమయంలో పిటిషన్‌ల ఏకీకరణపై ఎందుకు జోక్యం చేసుకోవాలని ప్రశ్నించింది. అవసరమైతే, మీరు తర్వాత అభ్యర్థనను లేవనెత్తవచ్చు అని మసీదు కమిటీ తరపు న్యాయవాదితో సిజెఐ చెప్పారు. మతపరమైన ప్రదేశాలు ముఖ్యంగా మసీదులు, దర్గాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు దేశంలోని న్యాయస్థానాలు తాజా వ్యాజ్యాలు, పెండింగ్‌లో ఉన్న వాటిపై సమర్థవంతమైన మధ్యంతర లేదా తుది ఉత్తర్వులను జారీ చేయకుండా తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు నిషేధం విధిస్తున్నట్లు డిసెంబర్ 12న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. వేర్వేరు వ్యాజ్యాలు కలిపి విచారణ చేపట్టడం వలన పరిస్థితి సంక్లిష్టతకు దారితీస్తుందని మసీదు కమిటీ న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు.

# జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు



**తిరుపతి తొక్కిసలాట ఘటన చాలా బాధాకరమని బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. తొక్కిసలాట ఘటనపై ఆమె మాట్లాడుతూ.. "తిరుపతి ఘటనలో కుట్రపూరితంగా చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని కావాలని అలా చేశారు. ఈ విషయంపై క్లారిటీ వచ్చాక మాట్లాడతాం. సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్వయంగా సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతులకు 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మాజీ సీఎం జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు. సీఎంగా ఉండగా జగన్ ఏమి చేశారో మాకు తెలుసు. బాబాయ్ గొడ్డలి పోటు, కోడికత్తి, గులకరాయి డ్రామాలు తెలుసు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 30 మంది చనిపోయారు. రాజకీయ ఉనికి కోసమే జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు. జగన్ పాలనపై విరక్తి చెంది జనం 11 సీట్లకు పరిమితం చేశారు. జగన్ ఏనాడైనా జనంలోకి వచ్చారా దోచుకున్నది దాచుకోవడానికి పరిమితమయ్యారు.." అని వ్యాఖ్యానించారు. కాగా.. ఈ ఘటనపై తాజాగా అనంతపురం రేంజ్ డీఐజీ స్పందించారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని అనంతపురం రేంజ్ డీఐజీ తెలిపారు. 2500 మంది సిబ్బందితో పది రోజులు పాటు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మొన్న జరిగిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని.. ఊహించనిదన్నారు. భక్తుల భద్రతపై పూర్తి భరోసా పోలీసు శాఖ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై భక్తులు వద్ద ఏమైన ఆధారాలు ఉంటే సమర్పించాలని.. దర్యాప్తు సహకరించాలని కోరారు. ఘటన జరిగిన సమయంలో 90 మంది పోలీసులు బైరాగిపట్టడా కేంద్రం వద్ద ఉన్నారని డీఐజీ తెలిపారు. గేటు తెరిచే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారా? లేదా? అన్న దిశగా దర్యాప్తు ప్రారంభించినట్టు వెల్లడించారు.**

# హష్‌మనీ కేసు..సుప్రీంకోర్టులో ట్రంప్‌కు నిరాశ



వాషింగ్టన్: హష్‌మనీ కేసులో అమెరికా కు కాబోయే అధ్యక్షుడు ట్రంప్ నకు సుప్రీంకోర్టులో నిరాశే ఎదురైంది. ఈ కేసులో జనవరి 20వ తేదీ వరకు తనకు శిక్ష విధింపును ఆపాలని ట్రంప్ చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ట్రంప్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. న్యూయార్క్ హష్‌మనీ కేసులో తనకు జడ్జి శిక్ష విధించకుండా ఉత్తర్వులు ఇవ్వాలని.. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా ముగ్గురు లిబరల్ న్యాయమూర్తులు ధర్మసనం.. ట్రంప్ అభ్యర్థనలను తిరస్కరించింది. ఇదే సమయంలో అధ్యక్షుడిగా ఎన్నికైన వారి బాధ్యతలపై శిక్ష విధించే భారం సాపేక్షంగా అసంబద్ధమైనది అంటూ ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. దీంతో, ట్రంప్‌కు నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలో శిక్ష ఖరారై శ్వేతసౌధంలోకి అడుగుపెట్టే తొలి అధ్యక్షుడిగా ట్రంప్ నిలిచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పుపై ట్రంప్ స్పందించారు. తాజాగా మార్-ఎ-లాగోలో ట్రంప్ మాట్లాడుతూ.. కోర్టు తీర్పును నేను గౌరవిస్తున్నాను. ఇది రికార్డు స్థాయిలో ఎన్నికల్లో గెలిచిన రిపబ్లికన్ అభ్యర్థిపై జరిగిన దాడి. డెమోక్రాట్స్ ఎన్నికలు జరగకుండా ఆపడానికి చేసిన ప్లాన్ ఇది. వారు గెలిచే అవకాశం లేకపోవడంతో ఎదుటి వారిని తీవ్రంగా హింసించడానికి ప్రయత్నించారు అంటూ కామెంట్స్ చేశారు. ఇదిలా ఉండగా.. స్టార్మీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారనే ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. 2016 అధ్యక్ష ఎన్నికల సమయంలో దీనిపై ఆమె నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ తన న్యాయవాది ద్వారా ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇచ్చారంటూ ఆరోపణలు వచ్చాయి. ప్రచార కార్యక్రమాల కోసం అందిన విరాళాల నుంచి ఆ మొత్తాన్ని ఖర్చు చేశారని ట్రంప్ అభియోగాలు కూడా ఉన్నాయి. అందుకోసం రికార్డులన్నింటినీ తారుమారు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఇటీవల న్యూయార్క్ న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో విచారణ అనంతరం.. న్యాయమూర్తి జస్టిస్ హవాన్ మర్చన్.. ట్రంప్‌నకు జనవరి 10న శిక్ష విధిస్తానని ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆయన జైలు శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇదే సమయంలో ట్రంప్ జరిమానా కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా 'అన్‌కండిషనల్ డిశ్చార్జ్'ని అమలు చేస్తామన్నారు. శిక్ష విధించే రోజు ఆయన వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా కోర్టులో హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. దీంతో?, నేడు ఉదయం 9:30 గంటలకు ట్రంప్.. కోర్టుకు వర్చువల్‌గా హాజరుకానున్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం



గుంటూరు : స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శుక్రవారం నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) , క్యాపిటల్ జోన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహిస్తున్న 16వ నారెడ్కో ప్రోపర్టీ షో ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సభా వేదికపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారిందని విమర్శించారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం కట్టబెట్టారని, అధికారంలోకి రాగానే రాష్ట్ర పున: నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ప్రధాని మోడీ విశాఖకు వచ్చి రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళు తోందన్నారు. నిర్మాణ రంగం అభివఅద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు. వైసిపి పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతిందన్నారు. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయని, వైసిపి ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం అని ఆరోపించారు. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారని అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నామన్నారు. తాము వచ్చాక రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామని తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ లక్ష్యం అని చంద్రబాబు అన్నారు.

# "తప్పు జరిగితే అది మా అందరి సమష్టి బాధ్యత"



పిఠాపురం (కాకినాడ) : "తప్పు జరిగితే అది మా అందరి సమష్టి బాధ్యత" అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం ఉదయం పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా పిఠాపురం మండలం కుమారపురంలో కృష్ణుడు గుడి వద్ద యాతం నాగేశ్వరరావు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన మినీ గోకులంను ప్రారంభించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ. గత ప్రభుత్వం స్కామ్‌ల్లో రికార్డు సృష్టించిందని విమర్శించారు. శమ ఉన్న చోటే పెట్టుబడులు వస్తాయని, రైతుల ఆదాయం రెట్టింపయ్యేలా ఆలోచనలు చేస్తున్నామని అన్నారు. 'తప్పు జరిగితే అది మా అందరి సమష్టి బాధ్యత' అన్నారు. అందుకే తిరుపతి ఘటనపై క్షమాపణ కోరానన్నారు. ఉద్యోగి, అధికారి.. ఎవరైనా వారి బాధ్యతలు సరిగా నిర్వర్తించాలని చెప్పారు. గత ప్రభుత్వంలో అలవాటుపడి కొందరు పనిచేయడం మానేశారని ఆరోపించారు. న్యాయం అందరికీ జరిగేలా చూడటం ముఖ్యమన్నారు. తప్పు చేస్తే తనను కూడా శిక్షించాలని చెప్పానని పవన్ అన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం ఎన్నికల కమిషన్ (ఇసి) నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుండి నామినేషన్ల స్వీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 17వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరిస్తారని తెలిపింది. 18న నామినేషన్ల పరిశీలన, ఈ నెల 20 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగనుంది. 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుంది. 8వ తేదీన కౌంటింగ్ చేపట్టనున్నారు. ఢిల్లీలో మొత్తం 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని ఇసి వెల్లడించింది. 25.89 లక్షల మంది యువ ఓటర్లు ఉన్నట్లు తెలిపింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం 13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే ఆప్ పూర్తి అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. 29 మంది అభ్యర్థులతో బిజెపి తొలి జాబితా విడుదల చేసింది. మిగిలిన 41స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి వుంది.

# ఓ మై గాడ్.. అణు బాంబు పడిందా



ఈ భూమ్మీద అత్యంత విలాసవంతమైన ప్రాంతాల్లో అదొకటి. సినీ ప్రముఖులు, ధనవంతులకు నెలవుగా ఉండేదది. అలాంటి ప్రాంతం మరుభూమిగా మారింది. ఎటు చూసినా.. కార్చిచ్చు, దాని ధాటికి పూర్తిగా దగ్ధమై బూడిద మిగిలిన దృశ్యాలే కనిపిస్తున్నాయి. కాలిఫోర్నియా చరిత్రలోనే అత్యంత భారీ నష్టం కలగజేసిన కార్చిచ్చుగా ఇది మిగిలిపోనుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటిదాకా సుమారు రూ.12లక్షల కోట్ల నష్టం వాటిల్లి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మునుముందు ఇది ఇంకా పెరగవచ్చని చెబుతున్నారు. అమెరికాలోనే అత్యంత ఖరీదైన గృహాలు ఇక్కడ ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఇప్పటిదాకా 9,000 నిర్మాణాలు కాలిబూడిదయ్యాయి. ఒక్క ఫసిఫిక్ పాలిసాడ్స్‌లోనే 5,300 నిర్మాణాలు దగ్ధమయ్యాయి. అంటోనీ హోప్‌కిన్స్, పారిస్‌హిల్టన్, బిల్లీ క్రిస్టల్ లాంటి ప్రముఖుల ఇళ్లు ఇందులో ఉన్నాయి. ఇప్పటిదాకా దాదాపు రెండు లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు ప్రకటించారు. తాజాగా.. గురువారం మరోసారి మంటలు చెలరేగాయి. దీంతో నేషనల్ గార్డ్ ను రంగంలోకి దించాల్సి వచ్చింది. కార్చిచ్చు తర్వాతి దృశ్యాలు భయానకంగా ఉన్నాయి. ఇక్కడ అణు బాంబు పడిందా? అనే రీతిలో పరిస్థితి ఉందని లాస్ ఏంజెల్స్ కౌంటీ షరీ రాబర్ట్ లూనా అభిప్రాయపడ్డారు. శాటిలైట్ చిత్రాలు ఆ పరిస్థితిని తలపిస్తున్నాయన్నారు. తీవ్రమైన పెనుగాలుల కారణంగా మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. దీనికి తోడు సరిపడా నీరు లేకపోవడంతో మంటలను ఆర్పడం కష్టతరంగా మారుతోంది.

పసిఫిక్ పాలిసాడ్స్‌లో 19 వేల ఎకరాలు,
ఈటొన్ ఫైర్ 13,600 ఎకరాలు,
అల్టాడెనాలో 13వేల ఎకరాలు,
కెన్నెత్ 791 ఎకరాలు,
సన్‌సెట్ 60 ఎకరాలు,
హురస్ట్ 855 లో ఎకరాలు బూడిదయ్యాయి.

ఇక ఆల్టడెనా ప్రాంతంలో 83 సంవత్సరాల వృద్ధుడు ఈ కార్చిచ్చులో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య పెరిగింది. ఇప్పటిదాకా ఏడుగురు చనిపోయినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ.. కార్చిచ్చు తీవ్ర దృష్ట్యా ఆ సంఖ్యే ఎక్కువే ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. కార్చిచ్చు ధాటికి మరోపక్క మూగజీవాలు మరణిస్తున్నాయి. ఇళ్లను ఖాళీ చేస్తూ వెళ్తున్న వాళ్లు.. తమ వెంట పెంపుడు జంతువులను కూడా తీసుకెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాకు చేరుతున్నాయి.

## దొంగతనాలు.. కర్ఫ్యూ విధింపు

విలువైన వస్తువుల కంటే తమ ప్రాణాలు ముఖ్యమనుకుంటూ కట్టుబట్టలతో జనాలు అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. . అయితే.. ఇదే అదనుగా ముఠాలు చెలరేగిపోతున్నాయి. ఆ ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నాయి. తాజాగా అక్కడి షరీఫ్ డిపార్ట్‌మెంట్ 20మంది లూటర్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. అయితే ఇది ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించి పహారా కాస్తున్నారు. సంక్షోభ సమయంలో దోచుకుకోవాలనే ఆలోచనలు రావడం సిగ్గుచేటు అని అక్కడి పోలీస్ అధికారి ఒకరు ప్రకటించారు.

## ఇంకా ఎక్కువే..

అక్యూవెదర్ అంచనాల ప్రకారం.. నష్టం 150 బిలియన్ డాలర్లు (సుమారు రూ.12లక్షల కోట్లు)గా ఉండొచ్చని తెలుస్తోంది. ఈ సంస్థ ప్రతినిధి, ప్రముఖ సైంటిస్ట్ జోనాథన్ పోర్టర్ మాట్లాడుతూ.. కేవలం 24 గంటల్లోనే ఈ అంచనాలు మూడింతలు పెరిగాయన్నారు మరోవైపు అమెరికా బీమా రంగం కూడా ఈ కార్చిచ్చు దెబ్బకు కుదేలయ్యే పరిస్థితి కనిపిస్తోంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం 20 బిలియన్ డాలర్ల వరకు బీమా సంస్థలకు నష్టం రావచ్చని అంచనా వేస్తున్నారు. మరోవైపు దక్షిణ కాలిఫోర్నియాలో కార్చిచ్చు బాధిత ప్రాంతాల్లో ఆరు నెలల పాటు ప్రభుత్వం ఖర్చులు భరిస్తుందని అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. శిథిలాల తొలగింపు వంటి చర్యల్లో సాయం చేస్తామన్నారు.

## ఒకరి అరెస్ట్

కార్చిచ్చు ఎందుకు రాజుకుంది అనేదానిపై ఇంకా స్పష్టమైన ప్రకటన అధికారుల నుంచి రాలేదు. అయితే.. ఉడ్‌లాండ్ హిల్స్‌లో ఓ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కెన్నిత్ కార్చిచ్చును అంటించినట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాయి.

# ట్రంప్ సామ్రాజ్యవాద కాంక్ష!




అమెరికా లేదా స్వేచ్ఛా ప్రపంచ రక్షణ కోసం పనామా కాలువను తిరిగి తమకు అప్పగించాలని, డెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్, కెనడాలు తమకు కావాలని, మెక్సికో గల్ఫ్ పేరును అమెరికాగా మారుస్తానని తద్వారా ఆ ప్రాంతంపై తమ ఆధిపత్యం, ప్రపంచ నాయకత్వం మరింతగా ప్రతిబింబిస్తుందని డోనాల్డ్ ట్రంప్ చెప్పాడు. మంగళవారం నాడు విలేకర్ల సమావేశంలో చెప్పిన ఈ మాటలు సామ్రాజ్యవాద కాంక్ష వెల్లడితప్ప మరొకటి కాదు. అమెరికాకు తగులుతున్న ఎదురుదెబ్బల పూర్వరంగంలో ప్రమాద ఘంటికలను గుర్తు చేసింది. స్వీయ రక్షణ సాకుతో ప్రపంచమంతటా 80దేశాల్లో 800కు పైగా చిన్నా పెద్ద మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసిన అమెరికా ఆ ముసుగులో ఆధిపత్యం చెలాయించటానికి పూనుకున్న పూర్వరంగంలో ఈ మాటలు ఆశ్చర్యం కలిగించటం లేదు. అంతరంగాన్ని బయటపెట్టాయి. అయితే అది ఆచరణ సాధ్యమా అంటే కాదని వేరే చెప్పనవసరం లేదు. అయినప్పటికీ ట్రంప్ ఎందుకు ఇలా మాట్లాడుతున్నట్లు? రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా పెద్దన్నగా ఉన్నప్పటికీ ఎక్కడా అది పైచేయి సాధించిన ఉదంతం లేదు. చిన్న దేశాలైన వియత్నాం నుంచి ఆఫ్ఘనిస్తాన్ వరకు ఆక్రమించి చివరకు పారిపోయి ప్రాణాలు దక్కించుకోవటాన్ని చూశాము. ఎదురు దెబ్బలు తగులుతున్న పూర్వరంగంలో అనేక దేశాలు అమెరికాను ఖాతరు చేయటం లేదు. ఆ ఉక్రోషంతో మరోసారి అమెరికాకు అగ్రస్థానం తెస్తా అనే నినాదంతో రెండోసారి అధికారానికి వచ్చిన ట్రంప్ అమెరికన్లను ఆకట్టుకొనేందుకు చూస్తున్నాడు. కెనడా రక్షణకు తాము బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చు చేస్తున్నామని, అక్కడి నుంచి వచ్చే దిగుమతులు తమను దెబ్బతీస్తున్నందున తమ దేశంలో ఒక రాష్ట్రంగా ఉండాలన్న ట్రంప్ ప్రతిపాదనను కెనడా ప్రధాని ట్రూడూ తిరస్కరించాడు. అందుకు ఏమాత్రం అవకాశం లేదన్నాడు. డెన్మార్క్ కూడా అదే చెప్పింది, తమ భవిష్యత్‌ను గ్రీన్‌లాండర్స్ మాత్రమే నిర్ణయించు కుంటారన్నది. ఆర్కిటిక్ ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకంగా ఉండటమే గాక కేవలం 57వేల మంది జనాభా మాత్రమే ఉన్న ప్రపంచంలోని అతి పెద్ద దీవి గ్రీన్‌లాండ్‌పై అమెరికా కన్ను పడటానికి హైటెక్, విద్యుత్ బాటరీల తయారీకి అవసరమైన ముడిసరుకు అక్కడ పుష్కలంగా ఉండటమే కారణం. భవిష్యత్ విద్యుత్ వాహనాలదే అని తేలిపోయిన కారణంగానే ఆ ప్రాంతం మీద అమెరికా కార్పొరేట్ల కన్నుపడింది. ట్రంప్ ద్వారా తమ వాంఛను వెల్లడించాయి పైకి మాత్రం చైనా, రష్యా నౌకల రాకపోకలను తెలుసుకొనేందుకు అది తమకు మిలటరీ రీత్యా ఎంతో అవసరం అని ట్రంప్ చెప్పాడు. గ్రీన్ లాండ్ కోసం అవసరమైతే మిలిటరీ, ఆర్థిక బలాన్ని వినియోగిస్తామన్నాడు. అమెరికాలో విలీనం కావాలని గ్రీన్‌లాండర్స్ ఓటింగ్ నిర్వహించాలని కూడా చెప్పాడు. అక్కడ పెద్ద అమెరికా అంతరిక్ష కేంద్రం కూడా ఇప్పటికే ఉంది.ట్రంప్ ప్రకటనకు ముందు అతగాడి కుమారుడు ఒక ప్రయివేట్ జెట్‌లో వ్యక్తిగతం పేరుతో గ్రీన్‌లాండ్ పర్యటన జరిపాడు. పనామా కాలువ హంకాంగ్‌కు చెందిన సికె హచిసన్ కంపెనీ ఆధీనంలో ఉంది, రెండు వైపులా ఉన్న రేవులను నిర్వహిస్తున్నది. అమెరికా నౌకలకు ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తున్నదని, అది చైనా కంపెనీ అని ట్రంప్ ఆరోపించాడు. దీన్ని పనామా అధ్యక్షుడు జోస్ రావుల్ ములినో ఖండిస్తూ చైనా జోక్యం ఏమాత్రం లేదని స్పష్టం చేశాడు. పసిఫిక్-అట్లాంటిక్ సముద్రాలను కలుపుతూ 1910దశకంలో ఈ కాలువను అమెరికా నిర్మించింది. 2000 సంవత్సరం జనవరి ఒకటి నుంచి పనామా ఆధీనంలోకి వచ్చింది. దాన్ని తమ మిలిటరీ కోసం నిర్మించినందున తమకు తిరిగి కావాలని గతంలో కూడా ట్రంప్ అన్నాడు. తిరిగి తీసుకొనే సమయం వచ్చిందన్నాడు. తానేం మాట్లాడినా అమెరికన్లు గుడ్డిగా నమ్ముతారనే భ్రమలో ఉన్న కారణంగానే 2021లో అమెరికా అధికార కేంద్రం కాపిటోల్ భవనంపై జరిగిన దాడిలో హిజబుల్లా తీవ్రవాదులు పాల్గొన్నట్లు ఆరోపించాడు. వైట్‌హౌస్‌లో ఇంకా అడుగు పెట్టక ముందే ఇలా మాట్లాడుతున్నాడంటే జనవరి 20 తరువాత ఏమంటాడో తెలియదు. నియంత హిట్లర్ ప్రపంచానికి ఎలా ముప్పు తెచ్చాడో డోనాల్డ్ ట్రంప్ తీరుతెన్నులను చూస్తే అదేపని చేసేట్లు అనిపిస్తోంది. యావత్ భూమండలాన్ని చాపమాదిరి చుట్టి చంకలో పెట్టుకోవాలని చూసిన ఆ నాజీ చివరకు దిక్కులేని చావు చచ్చాడు. ఈ పిచ్చివాడిని ఏం చేయాలో కాలమే నిర్ణయిస్తుంది.

# ఇదేనా..హిందూధర్మం



రాష్ట్ర రాజధానికి ముప్పయి కిలోమీటర్ల దూరంలో ఉన్న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భక్తి ముసుగులో బడిపంతులుపై ఇటీవల జరిగిన దాడి అమానుషమైనది. ప్రజలు, ప్రజా తంత్రవాదులు, విద్యావంతులు, మేధా వులు తీవ్రంగా పరిగణిం చాల్సిన అంశమిది. అయ్యప్పమాల వేసుకున్న విద్యార్థిని అవమానిం చాడనే పేరుతో వీహెచ్‌పీ, ఆరెస్సెస్ కార్యకర్తలు పాఠశాల హెడ్మాస్టర్‌తో విద్యార్థి కాళ్లు మొక్కించడం చూస్తే ఇంతకన్నా దౌర్జన్యం ఏముం టుంది? ఇదంతా ఎవరు చేశారు? దాడి వెనుక పాత్రధారులు, సూత్రధారులెవరు? పాఠశాలను సందర్శించి లోతుగా పరిశీలిస్తే దీని వెనుక ఉన్న సంఘ్‌పరివార్ కుట్ర బయటపడింది. డిసెంబర్ 21న ఎనిమిదో తరగతి విద్యార్థులను సాయంత్రం పాఠశాల ఆవరణలోని గ్రౌండ్‌లో చెట్ల కింద కూర్చోబెట్టి ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు టేబుల్స్ (ఎక్కాలు)అడుగుతున్నాడు. చెప్పిన విద్యార్థులను కూర్చోమని, చెప్పని విద్యార్థులను నిల్చోమని చెప్పాడు. అయ్యప్పస్వామి మాల ధరించిన బి.అరుణ్ అనే విద్యార్థి ఎక్కాలకు సమాధానం చెప్పకపోవడంతో టీచర్ వెనక నుండి వచ్చి ఆ పిల్లవాడిని లేపుతున్న క్రమంలో ఆయన మోకాలు విద్యార్థి వీపునకు తగిలింది. దీంతో ఆ విద్యార్థి మధ్యా హ్నం లంచ్ సమయంలో భిక్షకు వెళ్లి అక్కడ అయ్యప్ప స్వాముల సన్నిధిలో 'మా హెడ్మాస్టర్ కన్నెస్వామిగా ఉన్న నన్ను కాలుతో తన్నాడని' చెప్పాడు. దీన్ని ఆసరా చేసుకుని వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ సంబంధిత సంఘాల కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా మెసేజ్‌లు ఫార్వార్డ్ చేశారు. 23న ఉదయం సుమారు 30 మంది అయ్యప్ప స్వామి మాలదారులు, మరో 20 మంది సివిల్ డ్రెస్ వేసుకున్న భజరంగ్ దళ్, విహెచ్‌పీ కార్యకర్తలు పాఠశాల లోపలికి చొచ్చుకొని వచ్చారు. 'హెడ్మాస్టర్ రాములు సార్' ఎక్కడున్నాడని పాఠశాల ఉపాధ్యాయులను బెదిరిస్తూ వాగ్వాదానికి దిగారు. పరుష పదజాలంతో దురుసుగా మాట్లాడారు. 'వెంటనే పిలిపియ్యండి, ఇక్కడికి రాకపోతే మీ అందరికీ దేహశుద్ధి చేస్తాం' అంటూ మొత్తం పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు. హిందూ ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేది లేదు. స్వామియే శరణమయ్యప్ప, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు.ఇంతలోగా హెడ్మాస్టర్ రాగానే గదిలోకి చొచ్చుకొచ్చి ఆయన చొక్కాను, లోపలి బనీయన్‌ను చింపారు. తలపై, వీపుపై పిడిగుద్దులు గుద్దారు. హిందూ ధర్మాన్ని కించపరిస్తే మీ అందరికీ దేహశుద్ధి తప్పదని హెచ్చ రించారు. వాస్తవంగా అక్కడ ఉన్న సిబ్బంది మొత్తం హిందువులే. ముస్లింలు, క్రైస్తవులు ఏ ఒక్కరూ లేరు. అంతటితో ఆగలేదు. కన్నె స్వామిగా ఉన్న ఆ పాఠశాల విద్యార్థి బి.అరుణ్ కాళ్లు మొక్కించారు. అరుణ్ ఒక్కడి కాళ్లు మాత్రమే కాదు, మొత్తం అయ్యప్ప స్వామి మాలదారులు ఎంతమంది ఇక్కడికి వచ్చారో అందరి కాళ్లు మొక్కాలని భయభ్రాంతులకు గురిచేశారు. ఈ విషయంపై హెడ్మాస్టర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, వారూ కూడా రివర్స్‌గా కేసు పెట్టారు. మున్సిపల్ కమిషనర్, మరికొంతమంది కౌన్సిలర్లు ఈ పంచాయితీ ఎందుకు? రాజీ పడటం మంచిదని ఒత్తిడి తీసుకొచ్చి ఫిర్యాదు ఉపసంహరించుకునే విధంగా చేశారు. విద్యార్థి కాళ్లు ప్రధానోపాధ్యాయుడు మొక్కిన వీడియోను అయ్యప్ప స్వాములే ప్రత్యక్షంగా తమ ఫోన్‌లలో బంధించారు. దాన్ని ఇతర గ్రూపుల్లోకి ఫార్వర్డ్ చేయడంతో విస్తృత ప్రచారం జరిగింది. ప్రధానోపాధ్యాయుడితో విద్యార్థి కాళ్లు మొక్కించడమేమిటి? అసలు ఎందుకు జరిగింది? ఎవరీ పని చేశారని రాష్ట్రమంతటా సోషల్‌మీడియాలో చర్చ జరిగింది. ఆ తర్వాత కొన్ని ఉపాధ్యాయ, సామాజిక సంఘాలు, ఆ పాఠశాలను సందర్శించడం, విద్యార్థులు, సిబ్బంది నుంచి సమాచారం సేకరించాయి. మాధ్యమాల్లో జరిగిన ప్రచారం తర్వాత గురువు కాళ్లు శిష్యుడు మొక్కడం అనేది గురుశిష్య బంధానికి ఉన్న ఒక గౌరవం. కానీ, విద్యార్థి కాళ్లు ప్రధానోపాధ్యాయుడు మొక్కడమేంటి? ఈ ఘటనపై రాష్ట్రంలో విస్తృత చర్చ జరిగింది. హెడ్మాస్టర్ విద్యార్థిని ఒకవేళ కాలుతో తన్నినా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి హెడ్మాస్టర్‌ను నిలదీసి అడగవచ్చు, లేదంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. కానీ తల్లిదండ్రులు ఎవరు పాఠ శాలకు రాలేదు. ఫిర్యాదూ చేయలేదు. మరి ఎందుకు ఇలా జరిగిందని చూస్తే దీని వెనకాల సంఘ్ పరివార్ శక్తులు మత విద్వేషాలు రెచ్చగొట్టారని వెల్లడైంది. ఈదాడి వెనుక ఉన్నది వారేనని విధితమమైంది. వారు చెప్పే హిందూధర్మం ప్రకారం చూసినా మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని ప్రబోధిస్తుంటారు. ఆచార్యుడు దేవుడితో సమానమని సెలవిస్తారు. భక్తుడు దేవుడు కాళ్లు మొక్కడం మనం ఎక్కడైనా చూశాము. కానీ తుక్కుగూడలో దేవుడే భక్తుడు కాళ్లు మొక్కినట్టుగా ఉంది. ఆచార్యుడు విద్యార్థి కాళ్లు మొక్కడం, ఏ హిందూ ధర్మశాస్త్రంలో ఉందో చెప్పాలి. వారికి హిందూ మతం పైన గాని, ధర్మశాస్త్రాల పైన గాని, వేదాలు, శ్లోకాలు ఉపనిషత్తుల పైన గానీ ఏ రకమైనటువంటి అవగాహన లేదు. కానీ హిందూ ధర్మం, జైశ్రీరామ్ అనే ముసుగులో పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై మాత్రం దౌర్జన్యానికి ఒడిగట్టారు. గురు బ్రహ్మ..గురువిష్ణు.. గురుదేవో మహేశ్వర, గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః అని అంటాము. విద్యార్థులకి ప్రబోధించే ధర్మమిది. వ్యక్తిగత విశ్వాసంగా ఉండాల్సిన మతం రాజకీయ పబ్బం గడుపుకోటానికి, రాజకీయ ప్రయోజనం కోసం దేవుడిని, భక్తిని అధికారాన్ని మిళితం చేస్తూ ఉన్మాద చర్యలకు ఒడిగడుతున్నారు. ఈ చర్యలను పౌర సమాజం ఖండించాలి. ఈ ఘటన జరిగి రెండు వారాలు కావస్తున్నా అధికారులుగానీ, ప్రజాప్రతినిధులుగానీ పాఠశాల వైపు కన్నెత్తి చూడలేదు. ప్రధానోపాధ్యాయుడిని పరామర్శించ లేదు. షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి కావటంతోనే అతనిపై దాడిచేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మతో న్మాదుల అరాచకాలకు అడ్డుకట్ట వేయాలి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సర్కారుదేనని గుర్తించాలి.




# థై థండర్ షో కోసం కియరా పాట్లు

కియారా అద్వానీ మోస్ట్ అవైటెడ్ 2025 మూవీ గేమ్ ఛేంజర్ లో నటిస్తోంది. మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్ - శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ పాన్ ఇండియన్ చిత్రాన్ని దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సలార్- కల్కి 2898 ఏడి- దేవర- పుష్ప 2 .. వంటి భారీ చిత్రాలు వరుసగా పాన్ ఇండియా హిట్లు సాధించగా, ఇప్పుడు మళ్లీ అలాంటి రికార్డ్ బ్రేకింగ్ హిట్ సాధించాలని రామ్ చరణ్ హార్డ్ వర్క్ చేస్తున్నాడు. ఇలాంటి కీలక మూవీలో కియరా లక్కీ ఛాన్స్ అందుకుంది. సంక్రాంతి బరిలో గేమ్ ఛేంజర్ రిలీజ్ కి రానుండగా, కియరా ఇప్పటికే ప్రచారం కానిచ్చేస్తోంది. పనిలో పనిగా కియరా సోషల్ మీడియాల్లోను బిజీ బిజీగా ఉంది. తాజాగా హార్పర్స్ బజార్ ఇండియా డిసెంబర్ 2024 కవర్ షూట్‌లో పాల్గొంది. కియారా మైఖేల్ కోర్స్ ఫాల్ వింటర్ 2024 కలెక్షన్ నుండి డిజైనర్ దుస్తులు ధరించి కియరా ఇచ్చిన ఫోజులు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఇందులో ఫుల్ స్లీవ్‌లు, ఓపెన్ ఫ్రంట్ భారీ సిల్హౌట్, ఎంబ్రాయిడరీ బ్రాలెట్, హై-వెయిస్ట్ బికినీ బాటమ్స్‌లో అందంగా కనిపించింది. ఫోటోషూట్ ఆద్యంతం కియరా థై స్లిట్ ఎలివేషన్ ప్రధానంగా హైలైట్ అయింది. అయితే కియరా లేటెస్ట్ ఫోటోషూట్ చూశాక తన ఫంకీ హెయిర్ స్టైల్ తన లుక్ ని పూర్తిగా మార్చేసిందని వ్యాఖ్యానించారు. కొందరు అభిమానులు తమ ఫేవరెట్ ని గుర్తు పట్టలేకపోయామని, కన్ఫ్యూజ్ అయ్యామని కూడా కామెంట్లు చేస్తున్నారు. కొందరు అభిమానులు ఈ ఫోటోషూట్ ని దీపిక పదుకొనే గత ఫోటోషూట్ తో పోలి ఉందని విశ్లేషిస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. రామ్ చరణ్ సరసన గేమ్ ఛేంజర్ చిత్రంలో కియరా నటిస్తోంది. తదుపరి హృతిక్ రోషన్- ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2లోను నటిస్తోంది. YRF గూఢచారి విశ్వంలో కియరా మొదటి సారి నటిస్తోంది.





# సాంప్రదాయ చీర కట్టులో నిధి

నాగ చైతన్యతో కలిసి సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన నిధి అగర్వాల్ ఆ వెంటనే అఖిల్ సినిమా మిస్టర్ మజ్ను సినిమాలో నటించిన విషయం తెల్సిందే. బ్యాక్ టు బ్యాక్ అక్కినేని బ్రదర్స్‌తో నటించడంతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సొంతం చేసుకోలేక పోయింది. ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచినా నిధి అగర్వాల్‌కి ఆఫర్లు మాత్రం కంటిన్యూ అవుతూ వచ్చాయి. మిస్టర్ మజ్ను తర్వాత పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే అవకాశం దక్కింది. రామ్ కి జోడీగా నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద ఇస్మార్ట్ శంకర్ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్‌లో నిధి అగర్వాల్ బిజీ అయ్యింది. తెలుగుతో పాటు తమిళ్‌లోనూ ఈమె నటించే అవకాశాలు సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోలేక పోయినా తాజాగా పవన్ కళ్యాణ్‌కి జోడీగా హరి హర వీరమల్లు సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాలో ఈ అమ్మడు రాజకుమారి పాత్రలో కనిపించబోతుంది. ఆ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. సినిమాలతో కాస్త తక్కువ కనిపించినా సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా సినిమాలు చేస్తూ కనిపిస్తూ ఉంది. అందంతో ఆకట్టుకోవడంతో పాటు తనకు ఉన్న ఆసక్తితో మోడలింగ్‌లోనూ రాణిస్తూ వస్తోంది. ఏ ఔట్ ఫిట్ ధరించినా భలే అందంగా కనిపించే నిధి అగర్వాల్ తాజాగా సాంప్రదాయబద్ధమైన చీర కట్టులో కనిపించి ప్రతి ఒక్కరిని సర్‌ప్రైజ్ చేసింది. అందమైన పట్టు చీర కట్టులో నిధి అగర్వాల్ ఆకట్టుకుంది అంటూ అంతా కామెంట్స్ చేస్తున్నారు. అందంగా ఉన్న నిధి అగర్వాల్‌కి ఆశించిన స్థాయిలో ఆపర్లు రాకపోవడం విచారకరం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తో ప్రస్తుతం చేస్తున్న హరిహర వీరమల్లు సినిమా విడుదల తర్వాత కచ్చితంగా నిధి అగర్వాల్‌కి మంచి క్రేజ్ దక్కడం ఖాయం. సినిమాల్లో ఇక నుంచి బిజీ బిజీగా ఈ అమ్మడు నటించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా యంగ్ హీరోలు, యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఈమె డేట్ల కోసం ఎదురు చూసే రోజు వస్తుంది అంటూ ఇలాంటి ఫోటోలు షేర్ చేసినప్పుడు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ముందు ముందు నిధి అగర్వాల్ ఇదే అందంతో సోషల్ మీడియాలో సందడి చేస్తే కచ్చితంగా మరిన్ని సినిమాలు, అదీ కాకుండా ప్రముఖ స్టార్స్‌కి జోడీగా నటించే అవకాశాలు రావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.





# చీర కట్టులో నా సామిరంగ..!

కన్నడ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ క్రేజీ బాయ్ సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది. కన్నడ సినిమాల్లో ఎక్కువగా నటించిన ఈ అమ్మడు తమిళ్‌లో మొదటి సారి పట్టతు ఆసరన్‌లో నటించింది. 2022లో వచ్చిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. కన్నడంలో దక్కిన స్టార్‌డం నేపథ్యంలో తమిళ్, తెలుగు సినిమా ఇండస్ట్రీల్లో ఆఫర్లు వచ్చాయి. తెలుగులో ఈ అమ్మడు ఎంట్రీ ఇచ్చిన సమయంలో మంచి హీరోయిన్‌గా పేరు దక్కించుకుంటుందని, వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ అంతా భావించారు. తెలుగులో ఈఅమ్మడు నటించిన నాగార్జున 'నా సామిరంగ' సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అయ్యింది. అందుకే ఈ అమ్మడు మళ్లీ టాలీవుడ్‌లో కనిపించడం లేదు. కొన్ని సినిమా ఆఫర్లు వచ్చినా చిన్నా చితకా అనే ఉద్దేశ్యంతో తిరస్కరించిందని సమాచారం అందుతోంది. స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కోసం ఆషికా ఎదురు చూస్తుంది. ప్రస్తుతం ఇతర భాషల్లో రెగ్యులర్‌గా సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో పిచ్చెక్కిస్తోంది. ఇటీవల ఈ అమ్మడు షేర్ చేసిన సముద్రంపై షికారు ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఇప్పుడు చీర కట్టులో ఈ అమ్మడి యొక్క ఫోటో షూట్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఆషికాకే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు తెర తీసే విధంగా ఈ అమ్మడి యొక్క చీర కట్టు ఫోటోలు ఉన్నాయి. చీర కట్టులో నడుము నాభి అందం చూపిస్తే ఆ ఫోటోలు వైరల్ అవుతాయి. కానీ ఆషికా నడుము కనిపించకుండానే, నాభి చూపించకుండానే వైరల్ అవుతోంది. కలర్‌ఫుల్ చీర కట్టుతో ఈ అమ్మడు ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది. అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా ఈమె అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. తెలుగులో మొదటి సినిమా నిరాశ పరచడంతో కనిపించకుండా పోయిన ఆషికా రంగనాథ్‌ను ప్రేక్షకులు మళ్లీ చూడాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగులో ఈమెకు యంగ్ స్టార్ హీరోల సరసన ఆఫర్లు వస్తే చూడాలని, ఆమె ప్రతిభ, అందం ఆ సినిమాల్లో చూడాలని ఆశ పడుతున్న వారు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతానికి కన్నడం, తమిళ్ సినిమాల్లో మాత్రమే నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి.



# ప్రగ్యా కొత్త లుక్.. మతి చెడిపోవాలంతే

కంచె బ్యూటీ ప్రగ్యా జైశ్వాల్ కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. తెలుగు, హిందీ సినీరంగాల్లో ఈ ముంబై భామ అలుపెరగని ప్రయత్నం చేస్తోంది. కానీ ఆశించిన విధంగా కెరీర్ షేపప్ అవ్వలేదు. పెద్ద స్టార్ అవ్వాలని కలలుగన్నా, మెగా ఫ్యామిలీ హీరోతో తెరంగేట్రం చేసినా కానీ ఎందుకనో ఈ బ్యూటీకి తెలుగు అగ్ర హీరోలతో అవకాశాలు రాలేదు. నందమూరి బాలకృష్ణ, సల్మాన్ ఖాన్ లాంటి స్టార్లు అవకాశాలు కల్పించినా కానీ, ఆ హీరోల క్రేజ్ ముందు ప్రగ్య ప్రదర్శనకు గుర్తింపు దక్కలేదు కారణం ఏదైనా కెరీర్ జర్నీలో ఈ భామ ఆశించిన రేంజును అందుకోలేకపోయింది. అయినా నిరాశ చెందక ప్రగ్యా నిరంతర ప్రయత్నాలు, పాజిటివిటీ ఎప్పుడూ అభిమానులను ఆకర్షిస్తాయి. పడిన చోటే వెతుక్కోవడం.. ఎప్పటికైనా జాక్ పాట్ తగులుతుందనే ఆశావాదం ప్రగ్యాలో పాజిటివిటీని గుర్తు చేస్తాయి. ఇప్పటికీ ఈ బ్యూటీ తెలుగు ఫిలిం సర్కిల్స్ లో అవకాశాల వేట సాగిస్తూనే ఉంది. ఒక్క ఛాన్స్ కోసం ప్రయత్నిస్తూనే ఉంది. మరోవైపు సోషల్ మీడియాల్లో నిరంతరం తన అభిమానులను యంగేజ్ చేయడంలో ప్రగ్య దూకుడుగా వ్యవహరిస్తోంది. ప్రగ్య నిరంతర బోల్డ్ ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఇదే కేటగిరీలో ఇప్పుడు మరో బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ప్రగ్య అల్ట్రా స్టైలిష్ డిజైనర్ లుక్ తో మతులు చెడగొడుతోంది. ఈ ఫోటోషూట్ ని ఇన్ స్టాలో షేర్ చేసిన ప్రగ్య "నేను నా దుస్తులతో ఆడుకోవటాన్ని ఆనందించానని మీరు చెప్పలేరా?" అంటూ టీజ్ చేసింది. ITA అవార్డుల కోసం ఈ దుస్తులను ధరించినట్టు తెలిపింది. ఏ%ఖఅంష్ట్రఅఎఖ్ఖుజ% స్టైలింగ్ చేసారని తెలిపింది. ప్రస్తుతం ఈ కొత్త లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ప్రగ్య 2024 ఆగస్టులో విడుదలైన 'ఖేల్ ఖేల్ మై' చిత్రంలో కనిపించింది. కానీ అక్షయ్ కుమార్, వాణి కపూర్, తాప్సీ లాంటి స్టార్ల నడుమ ఈ అమ్మడికి అంతగా గుర్తింపు దక్కలేదు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620